




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

మంగళవారం 30 సెప్టెంబర్ 2025 - పేజీలు 8


# కుల వివక్షపై పోరాడిన జాషువా

## ప్రభుత్వ చీఫ్‌విప్ జి.వి.ఆంజనేయులు



**వినుకొండ మేజర్ న్యూస్:** జాషువా సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో గుర్రం జాషువా 130వ జయంతి ఉత్సవాలు వినుకొండలోని జాషువా కళా ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ శాసనసభ్యులు వినుకొండ జీవి ఆంజనేయులు, ప్రధాన వక్తగా డాక్టర్ ఖాసిం ప్రొఫెసర్ ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్, విశిష్ట అతిథిగా మక్కెన మల్లికార్జునరావు జీడిసిసి బ్యాంక్ చైర్మన్ గుంటూరు జిల్లా, పెనుగొండ లక్ష్మీనారాయణ అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత గుంటూరు నల్ల వెంకటేశ్వరరావు ప్రముఖ రంగస్థలం కళాకారుడు వినుకొండ లు పాల్గొని ప్రసంగించారు . వారు మాట్లాడుతూ కుల వివక్షత పై పోరాటం చేసిన మహనీయునిగా గుర్రం జాషువా నిల్చుంటారు. చిలకల జాన్సుందర్రావు అధ్యక్షత వహించారు. జ్యోతి ప్రజ్వలన షకీలా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ప్రధాన వక్త డాక్టర్ ఖాసిం మాట్లాడుతూ ఒక ప్రాంతంలో ఒకవైపు ఆకులు ఆకునై కొమ్మలో కొమ్మనై అంటూ ప్రకృతి మీద కవిత్వం నడుస్తుంది మరోవైపు ప్రేయసి మీద ఆమె ముని వేళ్ళ మీద కవిత్వం నడుస్తుంది పురాణాల పైన దేవుళ్ళ పైన సనాతనమే సమాజ హితంగా కవిత్వం నడుస్తుంది మరోవైపు కమ్యూనిస్టు భావాజాలం గల అభ్యుదయ కవిత్వం వచన కవిత్వం నడుస్తున్నది ఈ సమయంలో వినుకొండలో గుర్రం జాషువా వినుకొండలో పుట్టి




# రావూస్ హాస్పిటల్‌పై చర్యలు తీసుకోండి

- డాక్టర్ మోహన్ రావు నిర్లక్ష్యం వల్లనే మృతి
- మృతుని తల్లి పద్మావతి ఆరోపణ
- గ్రీవెన్స్‌లో ఫిర్యాదు



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్**

డాక్టర్ మోహన్ రావు నిర్లక్ష్యం వల్లనే నా కుమారుడు బ్రహ్మానందరెడ్డి (35) మృతి చెందాడని, హాస్పిటల్‌పై చర్యలు తీసుకోవాలని మృతుని తల్లి పద్మావతి తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తుంది. సోమవారం జరిగిన గ్రీవెన్స్ ఆమె ఫిర్యాదు చేశారు. బాధితురాలి కథనం ప్రకారం తన కుమారుడు గత కొంత కాలంగా తీవ్రమైన భుజం నొప్పితో బాధ పడుతుంటే చికిత్స నిమిత్తం స్థానిక కొత్తపేట లోని రావూస్ ఆసుపత్రికి అసుకెళ్లినట్టు తెలిపింది. రోగిని పరీక్షించిన అనంతరం మృతునికి సర్జరీ చేయాలని తెలిపాడని, అందుకు గాను ముందుగానే మిగతా 3వ పేజీలో



# అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యం

- అర్జీల పరిష్కారంలో అర్జీదారుని సంతృప్తే ధ్యేయం
- పిజిఆర్ఎస్ లో 125 అర్జీల రాక
- జిల్లా కలెక్టరు కృతికా శుక్లా

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)వేదికలో అందిన అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా జిల్లా నలుమూలలు నుండి వచ్చిన అర్జీదారులు నుండి అర్జీలను జిల్లా కలెక్టరు కృతికా శుక్లా స్వీకరించారు.జిల్లా కలెక్టరుతో పాటు జాయింట్ కలెక్టర్ సూరజ్, జిల్లా రెవెన్యూ అధికారి అర్జీలను స్వీకరించారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ లో 125 అర్జీలు అందాయని తెలిపారు. జిల్లా కలెక్టరు మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో ఎటువంటి జాప్యానికి తావులేకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారుని సంతృప్తే ధ్యేయంగా అర్జీల పరిష్కారతీరు వుండాలని స్పష్టం చేశారు. అర్జీలు రీ-ఓపెన్ కాకుండా పరిష్కార చర్యలు ఉండాలన్నారు. ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలు మిగతా 3వ పేజీలో



# అంచులవారిపాలెంలో డ్వాక్రా గ్రూపు డబ్బులు స్వాహా

**రాజుపాలెం మేజర్ న్యూస్:** మండలంలోని అంచుల వారి పాలెం గ్రామానికి చెందిన పదిమంది మహిళలు కలిసి శ్రీ కనకదుర్గ మహిళా పొదుపు సంఘం పేరిట గ్రూప్ ఏర్పాటు చేసుకుని కుబాదు పురం శాఖ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు నందు 20,00,000/- రూపాయల డ్వాక్రా లోను పొందినట్లు, ఆ లోనుకు సంబంధించిన కిస్తీలను బ్యాంకు మేనేజర్ మిగతా 3వ పేజీలో

# యంగ్ కమ్యూనిటీ ఛాంపియన్ అవార్డు అందుకున్న సంపత్ కుమార్

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం గుంటూరు రూరల్ మండలం బొంతపాడు గ్రామానికి చెందిన మునిపల్లి సంపత్ కుమార్ డిల్లీ లో యంగ్ కమ్యూనిటీ చాంపియన్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక కార్యకర్త గా అనేక కార్యక్రమాలు చేస్తూ సమాజంలో సంఘ సేవా కార్యకర్తగా ప్రజల్లో చెరగని ముద్ర వేసుకుని గ్రామీణ స్థాయి నుండి, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో యునైటెడ్ యన్ జి ఓ అనుసంధానంతో నేడు డిల్లీ స్థాయిలో అవార్డు అందుకోవటం గర్వంగా ఉందని సంపత్ కుమార్ అన్నారు. ఈ ఘనత సాధించడం కుటుంబ సభ్యుల ఆశీస్సులే అని ఆనంద బాష్పాలతో భావన వ్యక్తం చేశారు. నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ & యాక్టివిట్స్ సిల్వర్ జూబ్లీ ఫౌండేషన్ సెలబ్రేక్షన్ న్యూఢిల్లీ భారత్ మండపం (భారత్ భవన్) నందు, హర్యానా కర్నల్ ప్రాంతంలో ఈ నెల 21నుండి 23 వరకు జరుగుతున్న కార్యక్రమాలకు హాజరైనట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో (NIFAA) నేషనల్ ప్రెసిడెంటు చేతుల మీదుగా సర్వీస్ నేషనల్ & హ్యూమానిటీలో భాగంగా యంగ్ కమ్యూనిటీ చాంపియన్ అవార్డు అందున్నారు.




# పాటిబండ్లలో స్వశక్తి పరివార్






**మండల పరిధిలోని పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పాటిబండ్ల గ్రామంలో స్వశక్తి పరివార్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ టిడిపి అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఏటుకూరి బ్రహ్మయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నారని అన్నారు. అందరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వము సంక్షేమం దిశగా నిరంతరం కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ రామగోపాల్ రావు, మాజీ ఎంపీపీ పాటిబండ్ల శివమ్మ, టిడిపి నేతలు పాటిబండ్ల యోహాన్, ఎస్ కే మాబు, యేసు, రమేష్, గుమ్మడి పుష్పలత, సయ్యద్ సుభాని, షేక్ కరీముల్లా, ఎస్కే షంషేద్, పాటిబండ్ల శివప్రసాద్, నూతక్కి బాల, పాటిబండ్ల రత్తయ్య, రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.

# పవర్ లిఫ్టర్ కు రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం సాయం




**తెనాలి, మేజర్ న్యూస్ :** రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో అంతర్జాతీయ పవర్ లిఫ్టర్ షేక్ షబీన కు అవసరమైన ఎల్సిసి బెంచ్ షర్టును బహుకరించారు. సోమవారం రోటరీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఈదర వెంకట పూర్ణచంద్, క్లబ్ సెక్రటరీ గుమ్మడి వెంకట్ నారాయణ కోశాధికారి వెంపటి హరిప్రసాద్ ఇతర రోటరీ సభ్యులు పాల్గొని పవర్ లిఫ్టర్ కు ఎల్సిసి బెంచ్ షర్ట్ బహుకరించారు. దీనికి అవసరమైన రూ. 22వేల ను అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్ సమకూర్చారు. ఈ సందర్భంగా పూర్ణచంద్ మాట్లాడుతూ అంతర్జాతీయ పవర్ లిఫ్టర్ సబి నాకు గతంలో కూడా అవసరం వచ్చినప్పుడు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. పవర్ లిఫ్టర్ షేక్ సబీన మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్నప్పుడు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న తెనాలి రోటరీ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# వాడీవేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**– అధికారుల తీరుపై సభ్యుల ఆగ్రహం**





**తెనాలి, మేజర్ న్యూస్ :** మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాడీవేడిగా జరిగింది. పట్టణ నడిబొడ్డుననున్న మున్సిపల్ కార్యాలయం పక్కనే అపరిశుభ్రతను తొలగించాలని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ సూచించిన చర్యలు తీసుకోకపోవడంపై టిడిపి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల పొంతన లేని సమాధానాలపై మండిపడ్డారు. కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపులలో జాప్యం వల్ల తెనాలి పట్టణంలో అభివృద్ధి పూర్తిగా అగిపోతుంది. టెండర్లు పిలచి ఏళ్లు గడుస్తున్న ఒక పని కూడ కాంట్రాక్టర్లు ప్రారంభించటంలేదని, దీనికి ఇంజనీరింగ్ అధికారులు నిర్లక్ష్యమే కారణంగా తెలుస్తుందంటూ పలువురు వైఎస్సార్‌సీపీ, టీడీపీ కౌన్సిలర్లు ఆరోపించారు. తెనాలి మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని సోమవారం కౌన్సిల్ హాల్‌లో నిర్వహించారు. సమావేశానికి చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షత వహించారు. ఏడోవ అంశం పూర్తి కాగానే టీడీపీ కౌన్సిలర్లు దేసు ముగంధర్, పసుపులేటి త్రిమూర్తిలు లేచి మున్సిపల్ కార్యాలయం వెనుక అసంపూర్తిగా ఉన్న స్వర్ణ కారుల భవనాన్ని పూర్తి చేయాలని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆదేశించి వారం దాటుతున్న ఎందుకు పనులు ప్రారంభించలేదని ప్రశ్నించారు. కనీసం దాని ఆవరణలోని మురుగు నీరును కూడ తొలగించలేదని ఆరోపించారు. మరో వారం రోజుల్లో ఆవరణను శుభ్రం చేస్తామని ఇన్‌చార్జి కమిషనర్ పి శ్రీకాంత్ తెలిపారు. ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్‌కు నాలుగురోజుల్లో బాగు చేస్తామని చెప్పి మీరు ఆయన ఆదేశాలు ఎందుకు విస్మరిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్ని రోజులు ఆగిన మీరు వారం ఎందుకు ఆగలేకపోతున్నారని ఇన్‌చార్జి కమిషనర్ అనటంతో మీ వల్లే టెండర్లు వేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావటం లేదని ఆరోపించారు. మీ పద్ధతి మార్చుకోవాలని సూచించారు. ఇంతలో ఇన్‌చార్జి అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ మొవ్వా యేసుబాబు కలుగజేసుకుని యాక్షన్ ప్లాన్ తయారు చేశామని నాలుగురోజుల్లో ఆవరణంత శుభ్రం చేస్తామని హామీ ఇవ్వటంతో శాంతించారు. దసరా అనంతరం కౌన్సిలర్ల సమక్షంలో కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహిస్తే ఎక్కడ లోపాలు ఉన్నాయో తెలుస్తాయని, ఆదిశగా అడుగులు వేయాలని కౌన్సిలర్ తాడిబోయిన రామయ్య సూచించారు. దీనికి చైర్‌పర్సన్ రాధిక అంగీకరం తెలిపి వెంటనే సమావేశం నిర్వహించాలని కమిషనర్‌ను ఆదేశించారు.

**సమస్యలపై ఏకరువు పెట్టిన కౌన్సిలర్లు :**
తన వార్డులో షిల్ట్ తీయటం లేదని కౌన్సిలర్ మొఘల్ ఆహ్మద్ బేగ్, చినరావూరు కమ్యూనిటీ హాల్‌లో వ్యర్థాలు తొలగించాలని, దాని పనులు పూర్తి చేయాలని కౌన్సిలర్ కుర్రా సుజాత కోరారు. 27వ వార్డులో కాల్వకు సైడ్ వాల్స్ నిర్మించాలని కౌన్సిలర్ బోయపాటి అరుణ, కుక్కల సమస్యను పరిష్కరించాలని కౌన్సిలర్ దాసరి వీరవసంతరావు, రోడ్లు, కాల్వలు, కల్వర్టులు నిర్మించాలని, మంచినీటి కుళాయి కనెక్షన్‌లు లేకపోయిన బిల్లులు వేస్తున్నారని, వాటిని రద్దు చేయాలని కౌన్సిలర్‌లు షేక్ ఇస్మాయేల్, కొమరబత్తిని జయపాల్, గోగిరెడ్డి మానసరెడ్డి, ఆవుల కోటయ్య, అడుసుమల్లి వెంకటేశ్వరరావు, తాడిబోయిన బ్రహేశ్వరరావులు కోరారు. కంపోస్ట్ యార్డులో వ్యర్థాలు ఎప్పటికి పూర్తిగా తొలగిస్తారంటూ కౌన్సిలర్ తాడిబోయిన రామయ్య ప్రశ్నించారు. వచ్చే సమావేశంలో దానికి సంబంధించిన వివరాలతో అధికారులు తీసుకురావాలని సూచించారు. అనంతరం అజెండాలోని అన్ని అంశాలు ఆమోదిస్తున్నట్లు చైర్‌పర్సన్ ప్రకటించి సమావేశాన్ని ముగించారు. సమావేశలలో కౌన్సిలర్‌లు, కోఅప్షన్ సభ్యులు, వివిద విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతీ ఆర్జీ పరిశీలించాల్సిందే

**– 222 అర్జీల స్వీకరణ**







**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి. ఆర్. ఎస్)లో అందిన ప్రతీ ఆర్జీ పరిశీలించాల్సిందేనని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. పి.జి.ఆర్.ఎస్ నిర్వహిస్తున్న తీరు, పరిష్కారం చేస్తున్న విధానాన్ని, కౌంటర్లను జిల్లా కలెక్టర్ సోమవారం పరిశీలించారు. అనంతరం కొన్ని చేర్పులు మార్పులకు శ్రీకారం చుట్టారు. రెవిన్యూ, జి.ఎస్.డబ్ల్యు.ఎస్, రిజిస్ట్రేషన్, విద్యా, పోలీస్, విద్యుత్ తదితర శాఖలకు సంబంధించిన వినతులు ఎక్కువగా వస్తున్నట్లు గుర్తించి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ప్రతి అర్జీ నిశితంగా పరిశీలించాలన్నారు. క్షేత్ర స్థాయిలోకి వెళ్లి వాస్తవాలు తెలుసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతీ ఆర్జీని నిర్దేశిత సమయంలో పరిష్కరించాల్సిందే అన్నారు. ఆర్జీలో వివరాలు ముందుగా అవగాహన చేసుకోవాలని, అర్జీ ప్రభుత్వ విధానాలకు సంబంధించిందా లేదా ఇతర అంశాలకు సంబంధించిందా చూడాలని ఆదేశించారు. ఆర్జీలకు సంబంధించి స్పష్టమైన, వాస్తవ వివరాలు మాత్రమే ఇవ్వాలని చెప్పారు. సోమవారం అందిన అర్జీలు శుక్రవారం నాటికి పూర్తిచేసి డేటాను అప్‌లోడ్ చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్దేశిత సమయానికి ఏ అర్జీ దాటరాదని, ఎస్.ఎల్.ఏ తరువాతకు వెళ్లరాదని స్పష్టం చేశారు. ప్రీ ఆడిట్ సక్రమంగా చేయాలని అన్నారు. అర్జీలు స్వీకరించినట్లు రసీదులను ప్రతి ఒక్కరికీ ఇచ్చే విధంగా పి.జి.ఆర్.ఎస్ కార్యకర్తలు చూడాలని ఆదేశించారు. అనంతరం ప్రజల నుండి 222 అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, పి.జి.ఆర్.ఎస్ నోడల్ అధికారి గంగారాజు, డిప్యూటీ కలెక్టర్ విజయ లక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కళ్యాణ చక్రవర్తి, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అయితా నాగేశ్వర రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. శంకర్, తదితర జిల్లా అధికారులు, అర్జీదారులు, పాల్గొన్నారు.

# రామచంద్ర బ్రదర్స్ మెగా ఫర్నిచర్ షోరూమ్ ప్రారంభోత్సవంలో చీఫ్ విప్ జీవీ



**ఈపూరు మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా నరసరావుపేటలోని పల్నాడు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన రామచంద్ర బ్రదర్స్ మెగా ఫర్నిచర్ షోరూమ్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ప్రారంభోత్సవానికి ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. షోరూమ్‌ను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నరసరావుపేట, పల్నాడు పరిసర ప్రాంతాల్లో ఆధునిక ఫర్నిచర్ అవసరాలను తీర్చగలిగే స్థాయిలో రామచంద్ర బ్రదర్స్ తీసుకువచ్చిన ఈ మెగా షోరూమ్ స్థానికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు అత్యాధునిక నాణ్యమైన ఫర్నిచర్‌ను సముచిత ధరకే అందిస్తారనే నమ్మకం వ్యక్తం చేశారు. నిర్వాహకులు ఈ కొత్త షోరూమ్ ద్వారా గృహాలు, కార్యాలయాలు, వాణిజ్య కేంద్రాల కోసం వినూత్న ఫర్నిచర్ డిజైన్లను అందించనున్నట్లు తెలిపారు. కస్టమర్లకు మరింత ఎంపికలు, మంచి సేవలు అందించడమే లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా రామచంద్ర బ్రదర్స్ తరఫున చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులను బొకే అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కోసం శ్రద్ధ చూపండి





## నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగర పాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, పిజిఆర్ఎస్ వంటి వేదికలకు స్థానికంగా పరిష్కారం కాని తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు వస్తుంటారని, సదరు అర్జీలను ప్రజలు సంతృప్తి చెందేలా నిర్దేశిత గడువులోగా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మేయర్ కోవెలమూడి రవీంద్ర అధికారులకు తెలిపారు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు నగర పాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్, కౌన్సిల్ హాల్లో పిజిఆర్ఎస్ ను అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు నిర్వహించారు. అదనపు కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 27 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ డయల్ యువర్ కమిషనర్‌కి అందిన అర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్‌కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో మేయర్ పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొని అధికారులతో మాట్లాడుతూ, పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న అర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలన్నారు. అర్జీలు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని, క్షేత్ర స్థాయి అధికారులు అర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజల నుండి అందే అర్జీలు, ఫిర్యాదుల నమోదుకి ప్రతి విభాగంలో సూపరిండెంట్ ఆధ్వర్యంలో సిబ్బందిని కేటాయించి, ప్రత్యేకంగా రిజిస్టర్ ఏర్పాటు చేయాలన్నారు. పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం తెలియచేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా 31 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 10, ఇంజినీరింగ్ విభాగం 11, రెవెన్యూ విభాగం 6, ప్రజారోగ్య విభాగం 3, ఉపా సెల్ విభాగానికి సంబందించి 1 ఫిర్యాదు అందాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు డి. శ్రీనివాసరావు , బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఎస్ఈ (ఇంచార్జి) సుందరరామిరెడ్డి, ఈఈ కోటేశ్వరరావు, ఎంహెచ్ఓ(ఇంచార్జి) రామారావు, మేనేజర్ బాలాజీ బాష, విభాగాధిపతులు, అర్జీదారులు పాల్గొన్నారు.

# దైద పుణ్యక్షేత్రంలో యరపతినేని పూజలు

**గురజాల మేజర్ న్యూస్ :** గురజాల మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రం "దైద బిలం శ్రీ అమరలింగేశ్వ స్వామి వారి దేవాలయంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ఆలయ నూతన పాలక మండలి" "పులిపాడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం" (సొసైటీ బ్యాంక్) త్రీ మెన్ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమాల్లో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొని నూతన పాలక మండలి చేత ప్రమాణ స్వీకారం చేయించటం జరిగింది. కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



# జి.ఎస్.టి ప్రయోజనాలు ఇంటింటా తెలియజేయాలి



## జేసీ అశుతోష్ శ్రీవాస్తవ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జి.ఎస్.టి ప్రయోజనాలు ఇంటింటా తెలియజేయాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ సంబంధిత శాఖలను ఆదేశించారు. "సూపర్ జి.ఎస్.టి సూపర్ సేవింగ్స్" పై సోమవారం సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో 7.20 లక్షల కుటుంబాలకు కూడా జి.ఎస్.టి ప్రయోజనాలు తెలియాలన్నారు. ఇందులో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు ఇందులో విస్తృతంగా పాల్గొనాలని ఆయన చెప్పారు. చేపట్టిన కార్యక్రమాల ఫొటోలు, వీడియోలు సంబంధిత పోర్టర్లలో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. సూపర్ జి.ఎస్.టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో జిల్లా ఆదర్శంగా నిలవాలని అన్నారు. సంబంధిత కరపత్రాలు పంపిణీ చేయాలని తద్వారా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. వ్యవసాయం, ఉద్యానవనాలు, పరిశ్రమలు, తూనికలు – కొలతలు, ఆహార తనిఖీ, విద్యా శాఖ, తదితర అన్ని శాఖలు తమ శాఖల వారిగా ఆయా వస్తువులపై తగ్గిన ధరలు ప్రజలకు తెలియజేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్‌లో గుంటూరు నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అయితా నాగేశ్వర రావు, జి.ఎస్.టి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంచులవారిపాలెంలో డ్వాక్రా గ్రూపు డబ్బులు స్వాహా

(మొదటి పేజీ తరువాయి)

సూచనల మేరకు వారి గ్రామానికి చెందిన బ్యాంక్ ఏజెంట్ పోకల నాగలక్ష్మి అను ఆమెకు గత ఆరు సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా ఒక్కొక్కరు 6000 రూపాయలు మరియు 1000 రూపాయలు పొదుపు కింద కలిపి మొత్తం 61,000/– రూపాయలు చెల్లిస్తున్నట్లు, అయితే సదరు బ్యాంకు ఏజెంట్ మే నెలలో చెల్లించవలసిన 61,000/– రూపాయలు బ్యాంకులో జమ చేయకుండా తన వ్యక్తిగత ఖర్చుల నిమిత్తం వాడుకున్నట్లు బ్యాంక్ మేనేజర్ ద్వారా తెలుసుకున్నట్లు, సదరు వాడుకున్నటువంటి డబ్బుల గురించి అడగగా ఓకల నాగలక్ష్మి మరియు అతని భర్త అసభ్యకర పదజాలం తో, జ్యోతి మీ డబ్బులు ఇవ్వము ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని బెదిరిస్తున్నట్లు, పోకల నాగలక్ష్మి డ్వాక్రా యానిమేటర్ మరియు బ్యాంకు ఏజెంట్ గా ఉన్నందున ఏదో కారణం చెప్పి గ్రూపు సభ్యుల బ్యాంకు మరియు డ్వాక్రా పుస్తకాలు గత 10 నెలలుగా ఆమె వద్దనే ఉంచుకున్నట్లు కావున శ్రీ అడ్మిన్ ఎస్పీని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది అన్ని గ్రూపు సభ్యులు తెలిపారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కరపత్రాల ఆవిష్కరణ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్‌పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా అన్నారు. జీఎస్టీ తగ్గింపు వలన పలు వర్గాల ప్రజలకు చేకూరుతున్న లబ్ధిపై విస్తృత అవగాహన కల్పించాలని ఆమా అధికారులను సూచించారు. జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అధికారులతో కలిసి, సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ పై కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రావూస్ హాస్పిటల్‌పై చర్యలు తీసుకోండి

(మొదటి పేజీ తరువాయి)

ఆస్పత్రి వర్గాలు రూ. 6 లక్షల వసూలు చేసినట్టు పేర్కొంది. సర్జరీని సుమారు 12 గంటల పాటు చేసి సర్జరీ సక్సెస్ అయినట్టు చెప్పడంతో ఎంతో సంతోషించినట్టు చెప్పారు. కాని కొద్ది సమయం తరువాత రోగికి తీవ్ర మైన వాంతులు, విరోచనాలు అయినా వైద్యులు పట్టించుకోలేదని మృతుని తల్లి పద్మావతి రోదించింది. నా బిడ్డకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తీసుకెళ్తామని తెలపగా అవసరం లేదని చెప్పారని తెలిపింది. ఐతే కేవలం వైద్యుని నిర్లక్ష్యం వల్ల సరైన చికిత్స అందించక పోవడం వల్ల తన కుమారుడు చనిపోయినట్టు ఆరోపించింది. నా బిడ్డ బ్రతుకుతాడేమోనన్న ఆశతో మొత్తం రూ.35 లక్షలు ఖర్చు చేసామని అయినా తన కుమారుడిని ప్రాణాలతో దక్కించుకోలేక పోయామని మృతుని తల్లి బోరుమని రోదించింది. నా కుమారుని ప్రాణాలను పొట్టనపెట్టుకున్న డాక్టర్ మోహనరావును వదిలే ప్రసక్తే లేదని అతన్ని శిక్షించేంత వరకు ఎంత దూరమైనా వెళతానని, అవసరమైతే వైద్య శాఖ మంత్రిని, మెడికల్ కౌన్సిల్ సభ్యులను కలిసి తనకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తూనే ఉంటానని తెలిపింది. తన కుమారుని చావుకు కారణమై, కడుపు కోతను మిగిల్చిన వారిని శిక్షించి తన కుటుంబానికి న్యాయం చేయాల్సిందిగా ఈస్ట్ డీఎస్పి అబ్దుల్ అజీజ్ ను, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, కలెక్టర్ తామీమ్ అన్సారియాను కలిసి వేడుకున్నట్టు తెలిపింది. విచారణ చేసి న్యాయం జరిగే విధంగా చేస్తామని ఈస్ట్ డిఎస్పి అబ్దుల్ అజీజ్ తెలిపారు.

## కుల వివక్షపై పోరాడిన జాషువా

(మొదటి పేజీ తరువాయి)

అంటరానితనాన్ని పేదరికాన్ని తన గురువుగా ఎంచుకొని సంస్కృతం నేర్చుకుని గబ్బిలాన్ని కదా వస్తువుగా ఎంచుకొని పండితుల పద్య కవిత్వంలోని గబ్బిలాన్ని కదా వస్తువుగా ఎంచుకొని పండితుల మధ్య కవిత్వంలోనే హిట్ అయిన కవిత్యాన్ని సమాజంలోని అసమానతలను ఎత్తుచూపుతో వెయ్యేల తెలుగు సాహిత్యంలో నిప్పు కనికలాగా ఉద్భవించాడు ముసలవాడైన బ్రహ్మకు పుట్టినారట నలుగురు కుమారులు మరి పంచమ జాతి పుట్టుటకు మూలమేమిటి అని జాషువా ప్రశ్నిస్తే ఈరోజుకి సమాధానం చెప్పిన వారు లేరు అన్నారు దూరంగా నెట్టివేస్తే వాని రెక్కలు కస్తాంబు లేని నాడు సస్యరము పండుటాకు సుశీరంబు చివరికి గుడిలోని దేవుడికి నైవేద్యం కూడా కరువైనదని జాషువా చమత్కరించిన వైనాన్ని కాసిం వివరించారు. ఎమ్మెల్యే ఆంజనేయులు వినుకొండలో డిజిటల్ లైబ్రరీ , అంబేద్కర్ భవన్ త్వరలో నిర్మించే దిశగా అడుగులు వేస్తామని హామీ ఇచ్చారు. జిడిసిసి చైర్మన్ మక్కిన మల్లికార్జునరావు మాట్లాడుతూ జాషువా అందరివాడు మా తాత గురించి ఈ పల్లెల గురించి ఇక్కడ వాతావరణం గురించి ఉమ్మడి ఆంధ్ర శాసనసభలో తనను పలకరిస్తుంటే ఎంతో ఉద్రేక భరితంగా సంతోషంగా ఉంది అని జాషువా కీర్తిని కొనియాడారు . కార్యక్రమానికి సమైక్య కార్యదర్శి రెడ్డిబోయిన ప్రసన్నకుమార్ , సిహెచ్ మూర్తి కార్యక్రమ నిర్వహణ కొనసాగింది సమన్వయకర్తగా న్యాయవాది విజయ్ వ్యవహరించారు కార్యక్రమం చివర్లో కవులకు పురస్కారం బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ సంవత్సరానికి గాను రాష్ట్రస్థాయి జాషువా విశిష్ట సాహితీ మరియు కళా రంగ పురస్కార గ్రహీత లు అయినా పెనుగొండ లక్ష్మీనారాయణ నల్ల వెంకటేశ్వర్లు రావు లను పురస్కారం జాషువా సాంస్కృతిక సమైక్య ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు జి కమలారం కోశాధికారి భాగవతుల రవికుమార్ టీచర్ ప్రదీప్ పిడుగు విజయ్ దేవ లగడపాటి వెంకట్రావు ఆయుధాన్ హనుమంత రెడ్డి బొంకూరు వెంకటేశ్వర్లు కేజే రమేష్ బంక ఎలైజేర్ శ్యామ్ లింకన్ పళ్ళ మీసాల దాసు పీవీ సురేష్ న్యాయవాదులు ఎన్ రామకోటేశ్వరరావు సిద్దయ్య వేదిక సభ్యులు సీనియర్ న్యాయవాది పీజీ లూకా, కళాకారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

తమ పరిధిలోనివి కానప్పుడు వెంటనే సంబందిత శాఖకు పరిష్కారం కోసం పంపాలని అధికారులకు కలెక్టరు సూచించారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, అర్జీదారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దేవి నవరాత్రులు



**తెనాలి, మేజర్ న్యూస్:** స్థానిక మారిస్ పేటలో వేంచేసి ఉన్న శ్రీ కోదండ రామస్వామి వారి దేవస్థానంలో రెండవ వార్షికోత్సవ దేవీ నవరాత్రులు కార్యక్రమంలో భాగంగా సోమ వారం శ్రీ సరస్వతీ దేవి అవతారం సందర్భంగా అమ్మవారిని విశేషంగా పుస్తకాలు, పెన్ను లు తో అలంకరించారు. పిల్లలకు బాలపూజ చేసి వారికి పుస్తకాలు పెన్నులు, పెన్సి ల్లు చాక్లెట్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. మంగళవారం దుర్గాష్టమి సందర్భంగా భక్తులచే చండీ హెూమం చేస్తున్నామని ధర్మకర్త లంక శివానంద్ కుమార్ తెలియజేశారు, భక్తులందరూ దేవస్థానానికి విచ్చేసి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు. కార్యక్రమంలో ధర్మకర్తలు కూనపల్లి నారాయణస్వామి, లంక శివా నంద కుమార్, లంక శివ ఆంజనేయ ప్రసాద్ పాల్గొనగా ఆలయ ప్రధాన అర్చకులు దిన మని ధనుష్ సుబ్రహ్మణ్య శర్మ పూజా క్రతువునీ నిర్వహించారు.

# శాంతి భద్రతల పరిరక్షణ తోనే రాష్ట్రాభివృద్ధి : కేసన శంకరరావు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ శాంతి భద్రతలను సక్రమంగా పరిరక్షించడం వల్లనే రాష్ట్ర అభివృద్ధి సవ్యంగా జరుగు తుందని, ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంక రరావు అన్నారు. సోమవారం స్థానిక గుంటూరు జిల్లా పోలీస్ సూపరిండెంట్ గా నూతనంగా నియామకమైన వకుల్ జిందాల్ ను మర్యాదపూర్వకంగా బీసీ నేతలతో కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా వారు మీడి యాతో మాట్లాడుతూ, స్వతంత్రంగా పౌరుల ప్రాథమిక హక్కులు కాపాడేలా, ప్రజలందరికీ సమన్యాయం దక్కేలా, శాంతి భద్రతలను సక్రమంగా నిర్వహిం చాలన్నారు. ముఖ్యంగా మహిళలు- వృద్ధులు-బాలలు మరియు అణగారిన వర్గాల ప్రజల పట్ల సానుభూతి- సహనాలతో వ్యవహరించి న్యాయం చేయాలన్నారు. రౌడీలు-గూండాలు అరాచక శక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. గంజాయి -కోకోయిన్-డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల ఉత్పత్తిదారుల్ని- వినియోగదారుల్ని నిర్దాక్షి ణ్యంగా అణచివేయాలన్నారు. ముఖ్యంగా యువత వ్యసనాలకు బానిస కాకుండా, ఎట్టి మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడాలన్నారు. అందుకు రాజకీయ పార్టీలు-ప్రజా సంఘాల వారు అన్ని వర్గాల ప్రజలు పోలీసు వ్యవస్థకు సహకరించాలన్నారు. ప్రజలందరి ఆస్తులు- మానప్రాణాలకు రక్షణ కల్పించి, సమాజ ఆర్థికాభివృద్ధికి దోహదపడి ప్రభు త్వానికి మంచి పేరు తెచ్చేలా పోలీసు వ్యవస్థ పని చేయాలని శంకరరావు ఆకాంక్షించారు.

# గొట్టిపాళ్ల డొంకరోడ్డు నిర్మాణానికి భూమిపూజ

**- 25 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణం ప్రారంభం**
**- భూమి పూజలో పాల్గొన్న టిడిపి నాయకులు**



**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** మాచర్ల నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం మరో ప్రజాపనికి శ్రీకారం చుట్టింది. వెల్దుర్తి మండలంలోని గొట్టిపాళ్లకు వెళ్లే డొంకరోడ్డు నిర్మాణానికి 25 లక్షల వ్యయంతో భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్న వెల్దుర్తి మాజీ సర్పంచ్ కేశిరెడ్డి వెంకటరెడ్డి, టిడిపి యువనాయకులు జూలకంటి అక్కిరెడ్డి, జూలకంటి చిరంజీవిరెడ్డి, కాయితి భాస్కర్ రెడ్డి, కేశిరెడ్డి హనిమిరెడ్డి తదితరులు పనులు ప్రారంభించారు. ప్రజలకు రాకపోకలు సులభతరం చేసే ఈ డొంకరోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత స్థానికులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

# మిర్చియార్డు ఎగుమతి వ్యాపారులా మజాకా...

**- లారీ యజమానులపై అజమాయిషీ**
**- సమ్మె ఆలోచనలో లారీ యజమానులు**



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** గుంటూరులో ఆసి యాలో అతిపెద్ద మిర్చి యార్డు నుంచి భారతదేశంలో వివిధ రాష్ట్రాలకు, ఆసియా ఖండంలో ఉండే వివిధ దేశా లకు మిర్చి యార్డు నుంచి ఎగుమతి చేస్తారు.... రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన మిర్చిపంటను గుంటూరు మిర్చి యార్డుకు తీసుకుని వచ్చి దిగుమతి వ్యాపారస్తులకు సంబంధించిన షాపులో ఉంచి అమ్మకానికి పెడతారు... గుంటూరు మార్కెట్ యార్డు అధికారులు నిర్ణయం మేరకు ఎగుమతి వ్యాపారులు సరుకు నాణ్యతను బట్టి రేటు నిర్ణ యించి కొనుగోలు చేస్తారు.... ఆ సరుకును లారీలు ద్వారా వివిధ రాష్ట్రాలకు దేశాలకు ఎగుమతి చేస్తారు.... ఎగుమతి వ్యాపారులు కొనుగోలు చేసిన సరుకు ధరను, సరుకు రవాణా ఖర్చులు కలుపుకుని ఆయా వ్యాపారస్థులకు అమ్ముకుంటారు... గత ఇరవై సంవత్సరాలుగా లారీ యజమానులు.. లారీ అసోసియేషన్ యూనియన్ ఏర్పా టు చేసుకొని ఆయా ప్రాంతాలకు కిరాయి నిర్ణయించి సరుకు రవాణా చేస్తున్నారు.. కానీ గత రెండు నెలలుగా గతంలో ఏర్పాటైన యూనియన్ సభ్యులు కొంతమంది నిరంకుశ వైఖరితో ఎగుమతి వ్యాపారులు వ్యతిరేకిస్తు న్నందులన మూసివేయడం జరిగింది... దాని వలన లారీ యజమానులు పరిస్థితి అగమ్యగోచరంగా తయారు అయ్యింది.... లారీ కిరాయి తగ్గించి ఎగుమతి వ్యాపారులు లారీ యజమానులను ఇబ్బందులు గురిచేస్తున్నారు.... ఇలాంటి తరుణంలో కూటమి ప్రభుత్వం తరుపున లారీ యజమానులు నూతనంగా "శ్రీ అమరావతి నేషనల్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్" పేరిట ఆదివారం కొత్త అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ విషయం ఎగుమతి వ్యాపారులు అసోసియేషన్ యూని యన్ వారికి తెలియజేయడం జరిగింది... కానీ కొంత మంది గతంలో జరిగిన దానికి ప్రతీకారంగా తమ వ్యక్తిగత స్వార్థం కోసం లారీ యూనియన్ పైన అభాండాలు వేసి తప్పుడు ప్రచారం చేస్తున్నారు... లారీ యజమానులు ఒక్కో లారీ రూ. 15 లక్షలు నుండి ముప్పై లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి కొనుగోలు చేస్తున్నారు...అంత పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టే స్థోమత లేక ఫైనాన్స్ కంపెనీ ద్వారా కొనుగోలు చేస్తారు... లారీ యజమానులు కిరా యిలు లేక ఫైనాన్స్ కిస్తీలు, టైర్లు, ఇన్సూరెన్స్, డ్రైవర్ జీతాలు, రవాణా అధికారులు హైట్ కేసులుతో అల్లాడి పోతున్నారు... గతంలో ఎగుమతి వ్యాపారులకు ఇబ్బం దులు లేకుండా సరుకు రవాణా చేస్తున్నారు.... అలాగే మంచి వాతావరణంతో లారీ కిరాయిలు తగ్గించినా కూడా అసోసియేషన్‌లో కొంత మంది కావాలని రగడ చేస్తు న్నారు... లారీ యజమానులకు సహకరించాలని యూని యన్ అసోసియేషన్ నాయకులు కోరారు... లేనిపక్షంలో లారీలను నిరవధికంగా ఆపివేసి నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆవేదన వ్యక్తం చేశారు.

# సర్పంచ్ పాలడుగు సౌజన్య ఆధ్వర్యంలో ఆటల పాటలు పోటీలు





**ఈపూరు మేజర్ న్యూస్ :** వినుకొండ మండలం గోనుగుంట్ల వారి పాలెం లో సర్పంచి పాలడుగు సౌజన్య ఆధ్వర్యంలో పిల్లలకు మహిళలకు పాటల పోటీలు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది బహుమతులను గాండ్ల నాగేంద్రుడు మండల లిటరసీ ఆర్గనైజర్ రిటైర్డ్ టీచర్ అందజేసినారు కార్యక్రమంలో మండల రిసోర్స్ కోఆర్డినేటర్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలందరూ పారిశుధ్యం వైపు పయనించాలని వ్యర్థాలను తొలగించాలని తొలగించిన వ్యర్థాలను గ్రీన్ అంబాసిడర్స్ కి తడి పొడి హానికరమైన చెత్త వేరు చేసి ఇవ్వాలని అదేవిధంగా మన ఊరికి వచ్చిన స్వచ్ఛ రథము నిత్య అవసర సరుకులను స్వచ్ఛరథులు ఉన్నాయని కావలసిన వాళ్లు మీ దగ్గర ఉన్న ప్లాస్టిక్ ఇనుము గాజు పేపర్స్ వాటర్ బాటిల్స్ ఇచ్చి నిత్యవసర సరుకులు తీసుకోవచ్చని తెలియజేసినారు గ్రామాల్లో బోరింగ్ వాటర్ కొళాయి వాటర్ చెరువు వాటర్ వాడేటప్పుడు నీటిని పరిశుభ్రం చేసిన తర్వాత నీటిని టెస్ట్ నీటి క్వాలిటీని చూసిన తర్వాత వాటిని వాడాలని లేదా మినరల్ వాటర్ వాడొచ్చని తెలియజేసినారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రావణి బాయ హతి నాయక్ అసిస్ట్ ఆర్గనైజర్ ఏసోబు, మరియమ్మ చిన్న లక్ష్మయ్య ఆశ వర్కర్లు అంగన్వాడి వర్కర్ విద్యార్థిని విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వేగంగా స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ

**- పల్నాడు జిల్లాలో 81.86శాతం పూర్తి**



**పల్నాడు జిల్లా ప్రతినిధి, నేటి దినపత్రిక సూర్య :** ప్రభుత్వం ఆధునిక సాంకేతికతతో ప్రవేశపెట్టిన స్మార్ట్ రైస్ కార్డుల (స్మార్ట్ రేషన్ కార్డులు) పంపిణీ పల్నాడు జిల్లాలో వేగవంతంగా సాగుతోంది. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కార్డులు పంపిణీ చేశారు. తాజా నివేదిక ప్రకారం జిల్లా వ్యాప్తంగా మొత్తం 6,30,347 కార్డులలో 5,16,033 (81.86శాతం) పంపిణీ చేయబడ్డాయి. మిగిలిన 1,14,314 కార్డులు డిసెంబర్ 15 నాటికి చేరేలా అధికారులు వేగవంతం చేస్తున్నారు. ఈ కార్డులు క్యూఆర్ కోడ్ ఫీచర్‌తో పారదర్శకతను పెంచి, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పిడిఎస్)లో మోసాలను అరికట్టడానికి సహాయపడతాయి. రాష్ట్రవ్యాప్తంగా 1.45 కోట్ల స్మార్ట్ రేషన్ కార్డులు 4.42 కోట్ల ప్రయోజనకారులకు చేరాల్సి ఉంది. పల్నాడు జిల్లాలో ఈ పంపిణీ గ్రామ సచివాలయాలు (జిఎస్‌డబ్ల్యుఎస్), ఫెయిర్ ప్రైస్ షాపుల (ఎఫ్‌పిఎస్ డీలర్లు) ద్వారా జరుగుతోంది. తాజా డేటా ప్రకారం, జిఎస్‌డబ్ల్యుఎస్ ద్వారా 2,10,827 కార్డులు, ఎఫ్‌పిఎస్ డీలర్ల ద్వారా 3,05,206 కార్డులు పంపిణీ అయ్యాయి. ఈ కార్డులు భారతదేశంలో మొదటిసారిగా ఏపీ లో ప్రవేశపెట్టారు , ఇందులో రాష్ట్ర గుర్తింపు చిహ్నం, కుటుంబ వివరాలు, క్యూఆర్ కోడ్ మరియు టోల్-ఫ్రీ నంబర్ (1967) ఉన్నాయి. క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే రేషన్ తీసుకున్న వివరాలు తక్షణమే తెలుస్తాయి. జిల్లా పౌరసరఫరాల అధికారి ఎంవి ప్రసాద్ మాట్లాడుతూ "వృద్ధులు, వికలాంగులు, ఆరోగ్య సమస్యలున్నవారికి ఇంటి వద్దకే కార్డులు అందిస్తున్నాం. ఈ పంపిణీ ద్వారా పిడిఎస్‌లో పారదర్శకత పెరిగి, పేదలకు భద్రత కల్పించబడుతుంది. మిగిలిన కార్డులు త్వరలో చేరుతాయి" అని తెలిపారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ కార్డు నందు ఎంత మంది కుటుంబ సభ్యులు ఉన్నది మరియు వారికి బియ్యం ఎన్ని కేజీలు, పంచదార, కందిపప్పు మొదలైన నిత్యావసర సరుకుల వివరాలు కూడా తెలుకోవచ్చు అని తెలిపారు. కార్డుల పంపిణీ దశలవారీగా సాగుతోంది, పల్నాడు సహా బాపట్ల, కడప జిల్లాలు ఇటీవల చేరాయి. డివిజన్ మరియు మండలాల వారీగా తాజా వివరాలు ఇలా ఉన్నాయి: నరసరావుపేట డివిజన్ (మొత్తం 2,54,752 కార్డులు, 83.01శాతం పూర్తి) ఇందులో బొల్లపల్లి మండలం 20,323 కార్డుల్లో, 16,498 కార్డులు (81.18శాతం) పంపిణీ. చిలకలూరిపేట మండలం లో 44,180 కార్డుల్లో, 36,364 కార్డులు(82.31శాతం) పంపిణీ. ఎడ్లపాడు మండలం లో 17,682 కార్డుల్లో, 14,508 కార్డులు(82.05శాతం) పంపిణీ. ఈపూరు మండలం లో 14,899 కార్డుల్లో 12,324 కార్డులు(82.72శాతం) పంపిణీ. నాదెండ్ల మండలం లో 20,690 కార్డుల్లో, 17,481 కార్డులు(84.49శాతం) పంపిణీ. నరసరావుపేట మండలం లో 55,918 కార్డుల్లో, 46,293 కార్డులు(82.79శాతం) పంపిణీ. నూజెండ్ల మండలం లో 16,943 కార్డుల్లో, 15,266 కార్డులు (90.10శాతం) పంపిణీ చేశారు. రొంపిచెర్ల మండలం లో 19,680 కార్డుల్లో, 15,438 కార్డులు (78.45శాతం) పంపిణీ, సావల్యాపురంమండలం లో 11,862 కార్డుల్లో, 9,946 కార్డులు(83.85శాతం)పంపిణీ. వినుకొండ మండలం లో 32,575 కార్డుల్లో, 27,349 కార్డులు(83.96శాతం) పంపిణీ. సత్తెనపల్లి డివిజన్ (మొత్తం 1,78,156 కార్డులు ఉండగా 83.84శాతం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ పూర్తయింది ).పని చేస్తున్నారని, మరిన్ని వివరాలకు సమీప సచివాలయాలు లేదా 1967 టోల్-ఫ్రీకు సంప్రదించాలని సూచించారు.

# ఉల్లాసంగా సాగుతున్న 62వ జాతీయ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు

**– రౌండ్ 8 ఫలితాలు**







**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరులోని విజ్ఞాన్ యూనివర్సిటీ వేదికగా ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న 62వ జాతీయ చెస్ చాంపియన్‌షిప్ ఎనిమిదో రౌండ్ ముగిసే సరికి, పీఎస్‌పీబీకి చెందిన నాలుగుసార్లు జాతీయ విజేత జీఎం కృష్ణన్ శశికిరణ్ తన జట్టు సహచరుడు జీఎం దీప్ సెం గుప్తాపై గెలిచాడు. అదే జట్టుకు చెందిన మరో గ్రాండ్‌మాస్టర్ అభిజీత్ గుప్తా యూపీకి చెందిన ఐఎం ఎలెక్ట్ అజయ్ సంతోష్ పర్వతరెడ్డిపై విజయం సాధించారు. దీంతో సశికిరణ్, అభిజీత్‌లు చెరో 7 పాయింట్లతో టాప్‌లో నిలిచారు. వీరికి సగం పాయింట్ వెనుక ఆరు మంది ఆటగాళ్లు (తమిళనాడు జీఎం ఇనియన్, రైల్వేస్ జీఎం దీపన్ చక్రవర్తి, నలుగురు ఐఎంలు) ఉన్నారు. రూయ్ లోపెజ్ గేమ్‌లో సశికిరణ్, దీప్ పావుల నిర్మాణాన్ని కుదిపేసి పైచేయి సాధించాడు. చివర్లో జరిగిన క్వీన్, మైనర్‌పీస్ పోరులో దీప్ చేసిన తప్పు చెక్‌తో సశి సులభంగా గెలిచాడు. చెక్‌మేట్ లేదా క్వీన్ నష్టం తప్పదని గ్రహించిన దీప్ రాజీనామా చేశాడు. ఐఎం అజయ్‌తో జరిగిన కింగ్స్ ఇండియన్ డిఫెన్స్ మ్యాచ్‌లో అభిజీత్ నిరంతర దాడి చేస్తూ, 68 మూవ్‌లలో విజయం సాధించాడు. టాప్ సీడ్ జీఎం పి. ఇనియన్ (తమిళనాడు) తన సహచరుడు ఐఎం హర్ష్ సురేష్‌పై ఘన విజయం సాధించాడు. సిసిలియన్ డిఫెన్స్‌లోని కనాల్ అటాక్ ఆడి, నైట్ సాక్రిఫైస్ చేసి, వెంటనే బిషప్ సాక్రిఫైస్ కూడా ఇచ్చి, హర్ష్ కింగ్సైడ్‌ను కూల్చేశాడు. చివరికి క్వీన్ కోల్పోయిన హర్ష్ ఓటమిని అంగీకరించాడు. ఐదు సార్లు కామన్వెల్త్ విజేత అయిన సూర్యశేఖర్ గాంగూలీ (పీఎస్‌పీబీ) అయితే వరుసగా నాలుగోసారి డ్రాకే పరిమితమయ్యాడు. ఈ రౌండ్‌లో రైల్వేస్ ఐఎం ఎస్. నితిన్తో రూయ్ లోపెజ్ గేమ్‌లో పాయింట్ పంచుకున్నాడు. హర్యానాకు చెందిన ఐఎం ఆదిత్య ధింగ్రా ఆంధ్ర జీఎం ఎం. ఆర్. లలిత్ బాబు పై అద్భుత విజయం సాధించారు. ముప్పుతప్పించేందుకు లలిత్ రుక్‌ను వదులుకోవాల్సి రావడంతో, 48 మూవ్‌లలో అతను ఓటమి అంగీకరించాడు. రైల్వేస్ జీఎం జె. దీపన్ చక్రవర్తి ఆత్మవిశ్వాసంగా ఆడి, ఛత్తీస్‌గఢ్ ఆటగాడు ఆయాన్ గర్గ్‌పై గెలిచి స్టాండింగ్స్‌లో టాప్‌కు చేరువయ్యాడు. అదే విధంగా, కేరళ ఐఎం గౌతమ్ కృష్ణ ఒడిశాకు చెందిన హర్షిత్ రంజన్ సాహూపై నైట్ ఎండింగ్‌లో విజయం సాధించాడు. రైల్వేస్ ఐఎం ఉత్సబ్ చటర్జీ – పీఎస్‌పీబీ జీఎం సేతురామన్ ఎస్.పీ. మధ్య సిసిలియన్ డిఫెన్స్‌లో ఆసక్తికర పోరు సాగి చివర్లో పొరపాట్ల వలన డ్రాగా ముగిసింది. రైల్వేస్ ఆటగాళ్లు అరోన్యక్ ఘోష్ – అయుష్ శర్మ పోరు కేవలం 19 మూవ్‌లకే ముగిసింది. త్రిపుట పునరావృతం కారణంగా వీరిద్దరూ పాయింట్లు పంచుకున్నారు.

**ఫలితాలు 8వ రౌండ్ :**

సశికిరణ్ కృష్ణన్ (పీఎస్‌పీబీ) 7 పాయింట్లు ఓడించాడు – దీప్ సెంగుప్తా (పీఎస్‌పీబీ) 6 పాయింట్లు.

అభిజీత్ గుప్తా (పీఎస్‌పీబీ) 7 పాయింట్లు – గెలిచాడు – అజయ్ సంతోష్ పర్వతరెడ్డి (యూపీ) 6 పాయింట్లు.

ఇనియన్ పి.ఏ (తమిళనాడు) 6½ పాయింట్లు – గెలిచాడు – హర్ష్ సురేష్ (తమిళనాడు) 6 పాయింట్లు.

జె. దీపన్ చక్రవర్తి (రైల్వేస్) 6½ పాయింట్లు – గెలిచాడు – ఆయాన్ గర్గ్ (ఛత్తీస్‌గఢ్) 5½ పాయింట్లు.

ఆదిత్య ధింగ్రా (హర్యానా) 6½ పాయింట్లు – గెలిచాడు – ఎం. ఆర్. లలిత్ బాబు (ఆంధ్రప్రదేశ్) 5½ పాయింట్లు.

గౌతమ్ కృష్ణ (కేరళ) 6½ పాయింట్లు – గెలిచాడు – హర్షిత్ రంజన్ సాహూ (ఒడిశా) 5½ పాయింట్లు వచ్చాయి.

# అడ్వెంచర్స్ జీవితంలో అవరోధాలను అధిగమించే నూతన ఆలోచనలకు దోహదం

**– ఎన్.సి.సి ఏపీ ట్రేక్ ॥ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ట్రేక్ మేనేజర్ కల్నల్ సుదాన్ష్ దుబేలి**



**గుంటూరు, విద్య మేజర్ న్యూస్ :** అడ్వెంచర్స్ ద్వారా జీవితంలోని అవరోధాలను అధిగమించేందుకు కావలసిన మేధస్సుతో పాటు నూతన ఆలోచనలు ఉత్పన్నమవుతాయని ఏపీ ట్రేక్ ॥ ట్రేక్ మేనేజర్ కల్నల్ సుదాన్ష్ దుబే పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆర్.వి.ఆర్ అండ్ జె.సి ఇంజనీరింగ్ కళాశాల నందు ఎన్.సి.సి విద్యార్థులకు ఏపీ ట్రేక్ ॥ ట్రేక్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ట్రేక్ మేనేజర్ ఏపీ ట్రేక్ ఎఎఎ కల్నల్ సుదాన్ష్ దుబే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఏపీ తెలంగాణ డైరెక్టరేట్ లోని 9 గ్రూపులకు సంబంధించిన 510 మంది ఎన్.సి.సి విద్యార్థినీలు పాల్గొన్న ఈ ట్రేక్ క్యాంపును ఉద్దేశించి కర్నల్ సుదాన్ష్ దుబే మాట్లాడుతూ నేటి ఆధునిక జీవన విధానంలో విద్యార్థులు చిన్నతనం నుండే కంప్యూటర్లు, ఫోన్లో, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ కు అలవాటు పట్టడం ద్వారా శారీరకంగా మానసికంగా కూడా ఆలోచించలేని పరిస్థితి ఏర్పడుతుందని కానీ ఇటువంటి అడ్వెంచర్స్ ద్వారా జీవితంలో సమస్యలను అవరోధాలను అధిగమించటానికి కావలసిన ఆలోచనలు ఉత్పన్నమవుతాయని ఒడిదుడుకులను ఎదుర్కొని లక్ష్య సాధనకు ఏ విధంగా ప్రయాణించాలనే దానికి ఇటువంటి అడ్వెంచర్స్ చాలా దోహదపడతాయని అన్నారు. ముఖ్యంగా ఇటువంటి అడ్వెంచర్స్ ద్వారా విద్యార్థులలో పోటీతత్వం పెంపొందించడమే కాకుండా శారీరకంగా మానసికంగా అభివృద్ధి చెందటానికి అవకాశం ఉంటుందని అన్నారు. జీవితంలో ఎదురయ్యే ఓటమిలను అధిగమించి విజయం దిశగా అడుగులు వేయడానికి అడ్వెంచర్స్ ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఎన్.సి.సి అనేది ఒక వ్యక్తిని క్రమశిక్షణలో నడిపేందుకు దేశం పట్ల, సమాజం పట్ల బాధ్యతను గుర్తు చేస్తూ సమాజానికి సేవ చేయాలనే భావాన్ని పెంపొందించేందుకు ఎన్.సి.సి. ఎంతో దోహదపడుతుందని అన్నారు. విద్యార్థిని విద్యార్థుల క్రమశిక్షణాయుతమైన పరిపూర్ణ వ్యక్తిత్వానికి ఎన్.సి.సి దోహద పడుతుందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు చిన్నతనం నుండి దేశం పట్ల గౌరవం భక్తితో సమాజం పట్ల బాధ్యతతో మెలగాలని విద్యార్థులకు సూచించారు. అన్ని వసతులతో ఎన్.సి.సి ఏపీ ట్రేక్ ఎఎఎ క్యాంపుకు అవసరమైన అన్ని సౌకర్యాలనుతోపాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఎన్.సి.సి క్యాండేట్స్ కు వసతి సౌకర్యం కల్పించి పూర్తిస్థాయిలో తోడ్పాటు అందిస్తున్న ఆర్.వి.ఆర్ అండ్ జె.సి కాలేజీ యాజమాన్యం కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్‌కె. మద్దినేని, కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్, మరియు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ కల్నల్ ఉదయ్ కుమార్, ఎన్.సి.సి. సిబ్బంది పాల్గొన్నారు.

# సూపర్ జి.ఎస్.టి... సూపర్ సేవింగ్స్ పై హోర్డింగ్‌లు ఏర్పాటు









**గుంటూరు మేజర్ న్యూస్ :** సూపర్ జి.ఎస్.టి... సూపర్ సేవింగ్స్ పై ప్రభుత్వ సూచనల మేరకు జిల్లా యంత్రాంగం పెద్ద ఎత్తున అవగాహన, ప్రచార కార్యక్రమాలు చేపట్టింది. ఇంటింటికి అవగాహన కల్పించాలని సంకల్పించడమే కాకుండా ప్రజల అవగాహనకు హోర్డింగ్ లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసింది. గుంటూరు, మంగళగిరి నగర పాలక సంస్థల పరిధిలో వివిధ కూడలుల వద్ద ప్రజలు అవగాహన పొందే విధంగా ఏర్పాటు చేశాయి. సూపర్ జి.ఎస్.టి... సూపర్ సేవింగ్స్ లో భాగంగా రోజువారీ ఉపయోగించే వస్తువులపై జివిస్టి 2.0 లో ప్రధానంగా 2 పన్ను స్లాబ్ లు మాత్రమే ఉంది. కిరాణా సామాగ్రి గతంలో 18 లేదా 12 లేదా 5 శాతాలు ఉండేది. ప్రస్తుతం 0 లేదా 5 శాతం ఉంది. దీని ద్వారా 13 శాతం వరకు పొదుపు జరుగుతుంది. రోజువారి నిత్యవసర వస్తువులు 18 లేదా 12 శాతం ఉండేవి. ప్రస్తుతం ఐదు శాతం మాత్రమే ఉంది. దీని వలన 13 శాతం వరకు పొదుపు ఉంటుంది. ఆరోగ్యం మరియు జీవిత బీమా గతంలో పదిహేను శాతం ఉండేది. ప్రస్తుతం జీరో శాతం ఉంది. దీనివలన 18% వరకు పొదుపు ఉంది. దుస్తులు, పాదరక్షలు గతంలో 12 శాతం ఉండేది. ప్రస్తుతం కేవలం ఐదు శాతం మాత్రమే ఉంది. దీని వలన ఏడు శాతం వరకు పొదుపు ఉంది. మందులు గతంలో 12 శాతం ఉంది. ప్రస్తుతం ఐదు శాతం మాత్రమే ఉంది. దీనివలన ఏడు నుంచి 12 శాతం వరకు పొదుపు అవుతుంది. వీటితోపాటు వివిధ రకాల వస్తువులపై జివిస్టి 2.0 లో తగ్గిన రేట్ల ప్రకారం ట్రాక్టర్లు 1800 సిసి వరకు రూ 40 వేలు వరకు, చిన్న కార్లు 1500 సిసి వరకు రూ 70 వేలు వరకు, సైకిళ్లు, స్కూటర్లు 350 సిసి వరకు రూ ఎనిమిది వేల వంకు, టీవీలు రూ 3500 వరకు, ఎయిర్ కండిషనర్ రూ 2, 800 వరకు ఆదా అవుతుంది. డబుల్ ఇంజిన్ సర్కార్ – ఏపీలో డబుల్ బెనిఫిట్స్ లో భాగంగా సూపర్ సిక్, సూపర్ జీఎస్టీ అమలు చేస్తుంది. జీఎస్టీ 2.0 అమలుతో ప్రభుత్వానికి ఏడాదికి రూ. 8వేల కోట్లు నష్టం వాటిల్లుతున్నా అమలు చేస్తూ ప్రజలకు ప్రయోజనం కలిగించాలని ఆశిస్తుంది.

# గిరిజనులకు దుప్పట్లు పంపిణీ



**తెనాలి, మేజర్ న్యూస్ :** ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు కాలవగట్టులపై నివసిస్తున్న నిరుపేద గిరిజనుల బ్రతుకులు అతలాకుతలం అయ్యాయని సినీ దర్శకుడు దిలీప్ రాజా ఆవేదన వ్యక్తం చేశారు. రూరల్ మండలం నందివెలుగు కాలవగట్టుపై నిరాశ్రయులుగా జీవిస్తున్న నిరుపేద యానాది సామాజిక వర్గానికిచెందిన కుటుంబాలు చలిగాలుల నుండి రక్షణ పొందేందుకు గాను దుప్పట్లు, నిద్రించేందుకు చాపలును ఆయన సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు దిలీప్ రాజా మాట్లాడాడుతు ఇలాంటి నిరాశ్రయులు ఎక్కడెక్కడ నివాసిస్తున్నారో ప్రభుత్వం సర్వే నిర్వహించి శాశ్వత గృహ నిర్మాణాలకు లబ్దిదారులుగా చేయాలని ప్రభుత్వానికి పాలకులకు మనవి చేశారు. సరైన వసతులులేకుండా వర్షం వస్తే పిల్లలను ఒళ్ళో పెట్టుకుని తెల్లవార్లూ కాలం గడుపుతున్న యానాదుల జీవితంలో వెలుగులు నింపాల్సిన నైతికభాద్యత సంబంధిత అధికారులకుందని దిలీప్ రాజా అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రావూరి సురేష్ బాబు, అంజలి పాల్గొన్నారు.

# జెనిత్ సిటీ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు మేడా వెంకట అశోక్



**ఈపూరు మేజర్ న్యూస్ :**

జెనిత్ సిటీ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా మేడా వెంకట అశోక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన సందర్భంగా అశోక్ మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న జెనిత్ సిటీ వాసులకు ధన్యవాదాలు తెలిపారు. జెనిత్ సిటీ వాసుల సంక్షేమమే ప్రాధాన్యత వారికి సంబంధించిన ఎన్నో సమస్యలున్నాయని వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.

# వృద్ధురాలి కోసం కదలివచ్చిన సబ్ కలెక్టర్



**తెనాలి, మేజర్ న్యూస్ :** గ్రీవెన్స్లో పిర్యాదు చేసేందుకు వచ్చిన వృద్ధురాలిని చూసి సబ్ కలెక్టర్ సంజన సింహ చలించిపోయారు. సబ్ కలెక్టర్ తన కార్యాలయం బయట ఉన్న వృద్ధురాలి వద్దకు వచ్చి నేలపై కూర్చుని సమస్యను విన్నారు. ఆమె ఇచ్చిన అర్జీని పరిశీలించారు. చేబ్రోలు మండలం శలపాడు గ్రామంలో తనకున్న కొద్దిపాటి పొలాన్ని బంధువులు మోసపూరితంగా వ్రాయించుకున్నారని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దౌర్జన్యంగా అక్రమంగా వ్రాయించుకున్న పొలం తమకు తిరిగి ఇప్పించాలని కోరారు. ఇందుకు స్పందించిన సబ్ కలెక్టర్ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వృద్ధురాలికి బీజం పెట్టి పంపాలని సిబ్బందిని ఆదేశించారు.

# పెదపాలెం గ్రామంలో స్వత నారి స్వ శక్తిక పరివార్ కార్యక్రమం





**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**

దుగ్గిరాల మండల పరిధిలోని పెదపాలెం గ్రామంలో సోమవారం స్వత నారి స్వ శక్తి. క పరివార కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పాటిబండ్ల కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ, పి. సాయికృష్ణ, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ ,సూపర్ సేవింగ్స్ పై మండల కార్యాలయంలో అవగాహన సదస్సు




**దుగ్గిరాల ,మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల కార్యాలయంలో సోమవారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో ఎంపీడీవోవి చంద్రమోహన్, డిప్యూటీ ఎంపీడీవో కేజే నెహ్రూ, జిఎస్టి అసిస్టెంట్ కమిషనర్ ముత్యాలరావు, జిఎస్టి అధికారి సుధాకర్, ఎన్ వి వి ప్రసాద్, టి. శ్రీనివాసరెడ్డి పాల్గొనగా సచివాలయ సిబ్బంది, గ్రామ సమైక్యలకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. తదనంతరం వివిధ ప్లే కార్డులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ కే వివేకానంద, గ్రామ సమాఖ్య అధికారులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## పేద మధ్య తరగతి ప్రజలకు జీఎస్టీ 2.0 ఉపయోగం : మేయర్ రవీంద్ర



**గుంటూరు మేజర్ న్యూస్ :** పేద మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొనీ కేంద్ర ప్రభుత్వం జి.యస్.టి 2.0 ను ప్రవేశ పెట్టిందని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. సోమవారం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో జి.యస్.టి 2.0 పై నగర పాలక సంస్థ అధికారులు సిబ్బంది , సచివాలయాల కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తుందని, దాని ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి మరియు సంక్షేమం రెండూ వేగంగా జరుగుతున్నాయన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ దేశ ప్రధానమంత్రి సూచనల మేరకు పేద మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని జి.యస్.టి ని తాగించారన్నారు. ఈ జి.యస్.టి 2.0 కార్యక్రమాన్ని నగరంలోని 57 డివిజన్లల్లోని ప్రజలకు వివరించాలన్నారు. జి.యస్.టి 2.0 లో , నిత్యావసర సరుకులకు కొన్నింటికి పూర్తిగా మరియు కొన్ని ఔషధాలు వంటి వాటికి గణనీయంగా తగ్గించారన్నారు. కార్యక్రమాన్ని నగరంలోని అన్ని ప్రాంతాలలో డోర్ టు డోర్ తిరిగి ఏ ఏ వస్తువుల పై ఎంతమేర జి.యస్.టి తగ్గిందనే వాటి పై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ఈ జి.యస్.టి 2.0 కార్యక్రమం పై ప్రజలకే కాక వ్యాపారస్తులకు కూడా అవగాహన కలిగించాలని తెలియచేశారు. ఇంచార్జ్ కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ, గతంలో ఈ జి.యస్.టి వివిధ స్లాబ్‌లలో ఉండేదని, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం జి.యస్.టి ని గణనీయంగా తగ్గించిందన్నారు. దేశంలో జి.యస్.టి తగ్గించుట వలన పేద మధ్య తరగతి ప్రజల కొనుగోలు శక్తి పెరిగి, దేశ ఆర్థిక వ్యవస్థ కూడా మెరుగు పడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 22 నుండి జి.యస్.టి ని తగ్గిచ్చిందని, కార్యక్రమం పై నగరంలోని సచివాలయ స్థాయిలో కార్యదర్శులు వారి పరిధిలోని గృహాలకు సూపర్ జి.యస్.టి సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమం ద్వారా డోర్ టు డోర్ వెళ్లి ప్రజలకు పూర్తి అవగాహన కలిగించాలన్నారు. కార్యక్రమం పై సచివాలయ స్థాయిలో స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు , ప్రజాసంఘాల వారితో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని, అలాగే రానున్న నెల రోజుల పాటు ఈ జి.యస్.టి 2.0 కార్యక్రమం పై సచివాలయ స్థాయిలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రజలకు మరియు వ్యాపారస్తులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని తెలియ చేశారు. కార్యక్రమంలో జి.యస్.టి డిప్యూటి కమిషనర్ పి. శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్ అనసూయ, నగర పాలక సంస్థ డిప్యూటి కమిషనర్లు బి. శ్రీనిసరావు, డి. శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ రాంబాబు, ఇంచార్జ్ యస్.ఈ సుందర్రామి రెడ్డి నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు సిబ్బంది, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.




## కరెంటు చార్జీల భారం తగ్గించిన కూటమి ప్రభుత్వం : యాగంటి



**మాచర్ల మేజర్ న్యూస్:** ఎన్నికలకు ముందు మాట ఇచ్చిన ప్రకారం విద్యుత్ ఛార్జీలు తగ్గించి మాట నిలబెట్టుకున్నారు మా నాయకుడు నారా చంద్రబాబునాయుడు,పవన్ కళ్యాణ్ వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న గత ఐదు సంవత్సరాలలో విద్యుత్ వ్యవస్థని భ్రష్టు పట్టించి, నష్టాల్లోకి నెట్టారు అని వారి స్వలాభం కొరకు ఎక్కువ రేటుకు ప్రైవేట్ రంగ సంస్థల నుంచి విద్యుత్ కొనుగోలు చేసి ఆంధ్ర రాష్ట్ర ప్రజల మీద భారీ ఎత్తున చార్జీలు వసూలు చేశారని యాగంటి మల్లికార్జున రావు గారు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ రంగాన్ని ప్రక్షాళన చేసి శిధిలా వ్యవస్థలో ఉన్న విద్యుత్తు లైన్లు మొత్తం కొత్త లైన్లు వేసి, లో వోల్టేజ్ ప్రాంతాలలో కొత్త సబ్‌స్టేషన్లు నిర్మాణాలు చేపట్టి విద్యుత్ సరఫరా నష్టాన్ని తగ్గించటం జరిగిందని మరియు తక్కువ రేటుకే విద్యుత్ కొనుగోలు చేయడం ద్వారా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ఉన్న పరిపాలన అనుభవం తో విద్యుత్ శాఖని గాడిని పెట్టడంతో దాదాపు 1,000 కోట్లు ఆదా అయిందని ఆ వెయ్యి కోట్లు రేపు నవంబర్ నెల నుంచి వినియోగదారులకు ప్రతి యూనిట్ పై 13 పైసలు తగ్గించి ప్రజలకు మేలు చేయడం జరుగుతుందని వెల్లడించారు. త్వరలోనే రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుని పూర్తి చేస్తామని రాష్ట్రాన్ని సస్యశ్యామలం అవుతుందని సాగునీటితో పాటు మరియు వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని ఆ విద్యుత్తు ద్వారా రాబోయే రోజుల్లో విద్యుత్తు రేట్లు భారీగా తగ్గుతాయని ఆశాజనకం వ్యక్తం చేశారు... రైతులకు నిరంతరం తొమ్మిది గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తూ రైతుల పక్షపాతి ఈ కూటమి ప్రభుత్వమని వెల్లడించారు. గత ఐదు సంవత్సరాల జగన్ రెడ్డి ప్రభుత్వంలో ట్రూ అప్ అంటూ కరెంట్ చార్జీలు పెరగడమే చూసాం అని ఒకటి రెండు సార్లు కాదు ఏకంగా 11 సార్లు విద్యుత్ చార్జీలు పెంచింది వైసిపి పార్టీ అని కానీ తొలిసారిగా కరెంటు చార్జీలు తగ్గడం చూస్తున్నాం అని అది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే సాధ్యం అయిందని వెల్లడించారు. ఒకప్పుడు అప్పుల్లో కూరుకుపోయిన విద్యుత్ రంగం, ఇప్పుడు దేశంలోనే అత్యంత సమర్థవంతమైన విద్యుత్ రంగంగా అభివృద్ధి అయింది అని ఇది సాధ్యమైంది సమర్థవంతమైన పాలనతోనే.. నిజాయితీతో కూడిన నిర్వహణ వల్లే అని గత ప్రభుత్వం వేసిన ట్రూ-అప్ ఛార్జీల వల్ల వసూలైన 40 పైసా యూనిట్‌లో 13 పైసాను తిరిగి చెల్లించడం అనేది చరిత్ర అని యాగంటి మల్లికార్జునరావు పత్రిక విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అలాగే 2014లో అలాగే లోటు విద్యుత్ నుంచి 2019 నాటికి మిగులు విద్యుత్ సాధించినప్పుడు తెలుగుదేశం పార్టీ అని కానీ 2019 వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చాక విద్యుత్ అవసరాలు తీర్చలేక మళ్లీ లోటులోకి వెళ్లింది అని వైసీపీ హయాంలో ప్రజలపై రూ. 18 వేల కోట్ల భారం మోపారు అని రూ.లక్షా 25 వేల కోట్ల వరకు విద్యుత్ వ్యవస్థకు నష్టం చేకూర్చారు అని కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంస్కరణలు తెచ్చి విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టింది అని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో చారిత్రక ఘట్టం అని 1999 విద్యుత్ సంస్కరణల తర్వాత... వినియోగదారులకు తొలిసారిగా విద్యుత్ చార్జీలు తిరిగి చెల్లింపు ఇది ప్రజలకు మేలు చేసే కూటమి ప్రభుత్వం పాలనకు నిదర్శనం అని వెల్లడించారు. విద్యుత్ వినియోగదారులకు రూ. 923 కోట్లు తిరిగి పంపిణీ అని ఈ డబ్బు నేరుగా ప్రజలకే చేరుతుంది అని ప్రజల పక్షాన ప్రభుత్వం అనిమార్పు అంటే ఇది అని అప్పుల ఊబిలో కూరుకుపోయిన విద్యుత్ రంగం నుంచి నేడు దేశంలోనే అత్యంత సమర్థవంతమైన విద్యుత్ రంగంగా రూపాంతరం చెందింది అని ప్రభుత్వ సామర్థ్యం సమర్థవంతమైన పాలన, నిజాయితీతో కూడిన నిర్వహణ వల్లే ఇది సాధ్యమైంది అని గత ప్రభుత్వం వేసిన ట్రూ అప్ ఛార్జీల వల్ల 40 పైసలకి పైగా వసూలులో కొంత భాగాన్ని (13 పైసలు) తిరిగి చెల్లించడం ప్రజల విజయం అని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు వెల్లడించారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో సీఎం సహాయ నిధి కింద 17 మంది లబ్ధిదారులకు రూ. 18,98,418 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత 16 నెలల్లో నరసరావుపేట నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసినట్లు ఆయన వెల్లడించారు. వైద్య ఖర్చులు భరించలేని అనేక మంది పేదలకు ఈ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించామని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## స్టడీ సర్కిల్ ద్వారా ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులను అభినందించిన కలెక్టర్

**గుంటూరు మేజర్ న్యూస్ :** కలెక్టర్ చాంభర్ లో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారీయా జిల్లాలో ఏపీ బీసీ స్టడీ సర్కిల్ ద్వారా నిర్వహించిన మెగా డీఎస్సీ లో కోచింగ్ తీసుకుని ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ ద్వారా ఏపీ బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఆఫ్ లైన్ లో 18-11-2024 నుంచి 15-02-2025 వరకు 117 మందికి, ఆన్ లైన్ లో 24.4.2025 నుంచి 31.05.2025 వరకు 217 మందికి డీఎస్సీ కోచింగ్ అందించారు. వీరిలో సెకండరీ గ్రేడ్ టీచర్స్ 14 మంది, స్కూల్ అసిస్టెంట్ గా నలుగురు ఉద్యోగాలు పొందారు. ఆఫ్ లైన్ లో శిక్షణ పొందిన వారికి నెలకు రూ. 1500 చొప్పున రెండు నెలలు స్టైఫండ్ ఇవ్వటంతో పాటు రూ. 1000 విలువ కలిగిన మెటీరియల్ ను ఉచితంగా అందించారు. ప్రభుత్వ పాఠశాలలో విధ్యార్థులకు నాణ్యమైన విద్యా బోదన చేయటంతో పాటు బాధ్యతగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా నూతనంగా ఉద్యోగాలు పొందిన వారికి సూచించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ అధికారి మయూరి, ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కార్యక్రమాలను అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాలు సక్రమంగా అమలు జరిగేలా జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశమందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తో కలసి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్, త్రాగునీరు సరఫరా, పారిశుద్ధ్యం, సీజనల్ వ్యాధుల నియంత్రణ, గ్రామ, వార్డు సచివాలయ సేవలు, హౌసింగ్ తదితర కార్యక్రమాలపై మున్సిపల్ కమిషనర్లు, ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాలు ధరలు తగ్గుదలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కలిగేలా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రతి జిల్లా కార్యాలయంలో జీఎస్టీ 2.0 పై అవగాహన కోసం హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలన్నారు. వర్షకాలం నేపథ్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా సురక్షితమైన తాగునీరు సరఫరాతో పాటు, పారిశుద్ధ్యం ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ప్రతిరోజు నీటి శాంపిల్స్ పరీక్షించటంతో పాటు, క్లోరినేషన్ తరువాత మాత్రమే నీటిని సరఫరా చేయాలన్నారు. ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణ ప్రాంతాల్లో దోమలు నియంత్రణకు వెక్టార్ కంట్రోల్, అయిల్ బాల్స్ , ఫాగింగ్ కు కార్యచరణ ప్రణాళిక రూపొందించి అందించాలన్నారు. సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ జీఎస్టీ 2.0 అవగాహన సమావేశాలు నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం గ్రామ స్థాయిలో, జిల్లా స్థాయిలో నిర్వహించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయ సేవలకు సంబంధించి తల్లికి వందనం నగదు జమ పిర్యాదులను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఆటో మిత్రలో అమోదం పొందిన దరఖాస్తుల ఈకేవైసీ నూరుశాతం తక్షణమే పూర్తి చేయాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో జరుగుతున్న వివిధ సర్వేలు నిర్దేశిత లక్ష్యాలను అధిగమించేలా ఎంపీడీవో, కమిషనర్లు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కె ఖాజావలి, జడ్పీ సీఈఓ జ్యోతిబసు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి నాగేశ్వరరావు, డీఎంహెచ్ఓ డా. విజయలక్ష్మీ, జిల్లా పంచాయితీ అధికారి సాయికుమార్, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలను పరిష్కరించాలంటూ ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా

**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని హౌసింగ్ కాలనీలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మార్వో కార్యాలయం ముందు సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయ. అధికారికి సమస్యలతో కూడిన అర్జీని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ అప్పారావుమాట్లాడుతూ హౌసింగ్ కాలనీలో పలు సమస్యలు ఉన్నాయని, పాత లాకుల వద్ద నుండి కొత్త లాక్కుల వద్ద వరకు గల రోడ్డు.అస్తవ్యస్తంగా మారడంతో ఆ మార్గంలో హౌసింగ్ కాలనీలోకి వెళ్లాలంటే పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం శూన్యమని తెలిపారు. కాలనీలో రోడ్లు, డ్రైనేజీ లేక ఇటీవల కురిసిన వర్షాలకు నీరు నిలిచి దోమలకు నిలయాలుగా మారాయని తద్వారా అంటు రోగాలు వ్యాపించే ఆస్కారం ఉందని అన్నారు. కాలనీలో త్రాగేందుకు నీరు లేక, పాలు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ట్యాంకును నిర్మించాల.ని అప్పారావు కోరారు .కాలనీలో అంగన్వాడి సెంటర్ ను , హెల్త్ సబ్ సెంటర్ ని ఏర్పాటు చేయాలని ,కాలనీకి వెళ్ళేందుకు రెండు కిలోమీటర్ల దూరం ఉన్నందున



,సినిమా హాల్ కు ఎదురుగా బకింగ్ హెూమ్ కెనాల్ పై వంతెన నిర్మించాలని జెట్టి బాలరాజు కోరారు . ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు ,కే. లక్ష్మీ, భవాని, వి. శ్రీలక్ష్మి ,వి, శివపార్వతి , తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్‌లో అందిన అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యం

**– పిజిఆర్ఎస్ లో 125 అర్జీల రాక**
**– జిల్లా కలెక్టరు కృతికా శుక్లా**



సోమవారం స్ధానిక కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా జిల్లా నలుమూలలు నుండి వచ్చిన అర్జీదారులు నుండి అర్జీలను జిల్లా కలెక్టరు కృతికా శుక్లా స్వీకరించారు.జిల్లా కలెక్టరుతో పాటు జాయింట్ కలెక్టర్ సూరజ్ జిల్లా రెవెన్యూ అధికారి అర్జీలను స్వీకరించారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ లో 125 అర్జీలు అందాయని తెలిపారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో ఎటువంటి జాప్యానికి తావులేకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారుని సంతృప్తే ధ్యేయంగా అర్జీల పరిష్కారతీరు వుండాలని స్పష్టం చేశారు. అర్జీలు రీ–ఓపెన్ కాకుండా పరిష్కార చర్యలు ఉండాలన్నారు. ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్ధాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలు తమ పరిధిలోనివి కానప్పుడు వెంటనే సంబందిత శాఖకు పరిష్కారం కోసం పంపాలని అధికారులకు కలెక్టరు సూచించారు కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ధిక భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిది

**– పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు కొమ్మాలపాటి**
**– సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి : శాసనసభ్యులు కన్నా**

**సత్తెనపల్లి రూరల్ మేజర్ న్యూస్ :**



పేద వర్గాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తుందని తెలుగు దేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీధర్ అన్నారు. సోమవారం పట్టణంలో రఘురామ్ నగర్ ప్రజా వేదిక నందు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కన్న లక్ష్మీ నారాయణ కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఎలాంటి రాజకీయ వివక్షతలు లేకుండా వేగంగా సీఎం సహాయ నిధిని అందిస్తున్నామన్నారు. శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య భరోసా పథకంలో లేని వ్యాధులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఇతోదికంగా సహాయపడుతోందన్నారు. ప్రభుత్వ నుండి అందుతున్న ప్రతి రూపాయిని చెక్కుల రూపంలో నేరుగా లబ్ధిదారులకే పారదర్శకంగా అందిస్తున్నామన్నారు.రూ. 21,91,698 లను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దరువూరి నాగేశ్వరరావు, పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు ఉన్నారు



# జీఎస్టీ తగ్గింపు పై మహిళలకు అవగాహన సదస్సు పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ

**ఈపూరు మేజర్ న్యూస్ :** వినుకొండ మండలం వితం రాజు పల్లి వద్ద అతిధి గృహంలో ఏర్పాటు చేసిన జీఎస్టి తగ్గింపు పై అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసన సభ్యులు జీవీ ఆంజనేయులు హాజరయ్యారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆహార పదార్ధాలు, నిత్యవసర సరుకులు, మెడికల్ వస్తువులు, ట్రాక్టర్లు, ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్ వస్తువులు, వ్యవసాయ ఉపకారణాలు, గృహ నిర్మాణ మెటీరియల్ తదితర వస్తువులపై జీఎస్టి తగ్గించిందని తగ్గిన ధరలకే వస్తువులు కొనుగోలు చేయాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి సూపర్ సిక్స్ పథకాలు ప్రవేశపెట్టి ఆదుకుంటుందన్నారు. మహిళల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అవగాహన సదస్సుకు నియోజకవర్గంలోని సుగాలి మహిళలు వేలాదిగా హాజ రు కాగా శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుగాలి మహిళలకు ఏర్పాటు చేసిన దసరా, దీపావళి పండుగ కానుక (చీరలు) ను చీఫ్ విప్ జీవీ చేతుల మీదగా అందజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు.





# సూపర్ GST సూపర్ సేవింగ్స్

**గురజాల మేజర్ న్యూస్ :** సూపర్ జీఎస్టీ –సూపర్ సేవింగ్స్ ప్రోగ్రాం మీద కిరాణా మర్చంట్ అసోసియేషన్, హెూండా షోరూం, టీవీఎస్ షోరూం, బుక్ స్టాల్ అసోసియేషన్ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్, మెడికల్ అసోసియేషన్ మహీంద్రా షోరూం వారికి వారికి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది సదరు అవగాహన సదస్సునకు ముఖ్యఅతిథిగా జిఎస్టి గురజాల నోడల్ ఆఫీసర్ గారైన చాణిక్య గారు హాజరై వారికి అవగాహన కల్పించడం జరిగింది . తదుపరి గవర్నమెంట్ వారి ఇచ్చిన జీఎస్టీ తగ్గించిన వివరములను ఫ్లెక్సీ రూపంలో వేయించుకొని సదరు షాపు నందు డిస్లే చేయవలసినదిగా తెలియజేయడం జరిగినది మరియు గురజాల పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేయునది ఏమనగా మీరు కొనుగోలు చేసిన ప్రతి ఐటమ్ కు తప్పనిసరిగా దుకాణముల నుంచి రసీదు పొందవలసినదిగా కోరడమైనది మరియు వార్డు సచివాలయం వారు ఇంటింటికి తిరిగి జీఎస్టీ మీద ఎంత తగ్గుదల జరిగినది వివరములు అన్నియు అందరి హౌస్ హెూల్డారులకు వివరించి చెబుతారు కనుక గవర్నమెంట్ వారు ఇచ్చిన అవకాశం వినియోగించుకొని లబ్ధి పొందవలసినదిగా గురజాల పట్టిన ప్రజలను కోరారు.




# గ్రామాలలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ తనిఖీలు



**ఈపూరు మేజర్ న్యూస్ :** దసరాను పురస్కరించుకొని పల్నాడు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజు ఆఫీసర్ వారి ఆదేశాలు ప్రకారం ఈ రోజున ఈపూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ వారు ఈపూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని గ్రామాలలో మరియు అనుమానాస్పద ప్రాంతాలలో తనిఖీ లు నిర్వహించడం జరిగింది. గ్రామస్థులు తో మాట్లాడి ఎక్సైజ్ వారికి నేరముల సమాచారం తెలుపవలసింది గా కోరటమైనది. ఈపూర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మద్యం కొనుగోలు చేసేవారు ప్రభుత్వ లైసెన్స్ వున్న మద్యం దుకాణాలు నుండి కొనుగోలు చేయాలని, ఈపూర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో నాటు సారాయి, కల్తీ మద్యం, నకిలీ మద్యం, కల్తీ కల్లు మరియు నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం గురించి ఎలాంటి సమాచారం వున్నా తమకు తెలుపవలసిందిగా, తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని, అలాగే మద్యం వినియోగదారులు మద్యం కొనుగోలు సమయంలో అప్రమత్తంగా ఉండి ఎలాంటి సందేహం వున్నా, అనుమానం కలిగినా వెంటనే తమకు తెలియచేయాలని తెలిపారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాలులో మద్యపానం చేయడం చట్ట రీత్యా నేరము అని, చట్టాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగివుండాలని తెలిపారు.

# పట్టణ ఆరోగ్య కేంద్రంలో వరల్డ్ హార్ట్ డే

**తెనాలి, మేజర్ న్యూస్ :**



స్థానిక నందుల పేట ఆరోగ్య కేంద్రంలో సోమవారం వరల్డ్ హార్ట్ డే ను ఘనంగా నిర్వహించారు. ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. గుండె జబ్బులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జీవన విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ ప్రసిడెంట్ యాంటోనియా బేయిస్‌లూన గుండె జబ్బుల గురించి ప్రపంచ ప్రజలందరికి తెలియజేస్తూ అవి రాకుండా తీసుకోవలసిన ముందు జాగ్రత్తల కోసం వరల్డ్ హార్ట్ డే ను ఏర్పాటు చేశారని తెలిపారు. నాటి నుండి ప్రతి ఏడాది సెప్టెంబర్ నెల 29 న వరల్డ్ హార్ట్ డే ను జరుపుకుంటున్నట్లు చెప్పారు. హృదయ సంబంధ వ్యాధులను సైలెంట్ కిల్లర్స్ గా పేర్కొంటారని, కాన్సర్ కన్నా ఎక్కువ మరణాలు గుండె వ్యాధుల వల్ల కలుగుతున్నాయంటే అది ఎంత ప్రమాదకరమో గుర్తించాలన్నారు. స్పష్టమైన సంకేతాలు కబడినా అవగాహనా లోపం వలన గుండె జబ్బుల బారిన పడుతున్నారని అన్నారు.పొగ త్రాగడం మానలని, సమతుల్యహారం తీసుకోవాలనీ, కొలెస్ట్రాల్ పెరగకుండా చూసుకోవాలని సూచించారు. రక్తపోటును అదుపులో ఉంచుకోవాలనీ బరువు పెరగకుండా చూసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలన్నారు. గుండెపోటుకు గురయ్యే వాళ్ళు 25 శాతం మంది 40 సంవత్సరాల లోపు వయసు వారే ఉంటున్నారని, జీవన విధానంలో మార్పులే అందుకు కారణమని అన్నారు. గుండెపోటు నివారణకు వారానికి కనీసం150 నిమిషాలు వ్యాయామం చేస్తూ ఉండాలని, మానసిక ఒత్తిడిని తగ్గించుకుంటూ పండ్లు, కూరగాయలు ఫైబర్ ఎక్కువ ఉన్న ఆహార పదార్ధములు తీసుకోవాలన్నారు. సమావేశంలో మలేరియా పట్టణ సబ్ యూనిట్ అధికారి ఉమాకాంత్, ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, హెల్త్ విజిటర్ ప్రసన్న పుష్పలత పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కరపత్రాల ఆవిష్కరణ

**గుంటూరు మేజ న్యూస్ :** కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తో కలిసి గ్రామ వార్డు సచివాలయాల ద్వారా ఇంటింటికీ పంపిణీ కోసం జీఎస్టి 2.0 సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై ప్రజలకు అవగాహన కోసం రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు చెన్నయ్య, జిల్లా ప్రజా పరిషత్ డిప్యూటీ సీఈవో కృష్ణ, డి ఆర్ డి ఎ పిడి విజయలక్ష్మి, గ్రామ వార్డు సచివాలయ జిల్లా కోఆర్డినేటర్ మోహన్ పాల్గొన్నారు.



# కరాలపాడులో రీ సర్వే ర్యాలీ, గ్రామసభ

**– తహసిల్దార్ జె. మధుబాబు**




**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** మండలంలోని కరాలపాడు గ్రామంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గ్రామ సభ జరిగింది. తొలుత పిడుగురాళ్ల మండలం తహసిల్దార్ జె. మధుబాబు మధుబాబు ఆధ్వర్యంలో కరాలపాడు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామ సచివాలయంలో ఈ సర్వే గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి తహసిల్దార్ మధుబాబు మాట్లాడుతూ, అక్టోబర్ మూడో తేదీ నుండి కరాలపాడు గ్రామంలో రి సర్వే పనులు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తో పాటు మండల సర్వేయర్ వెంకటేశ్వర్లు, రీ సర్వే డి టి సుబ్బారావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీనివాసు, వీఆర్వో, గ్రామ సర్వే, గ్రామ టిడిపి పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం

**నకరికల్లు మేజర్ న్యూస్ :**

కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు శ్రీయుత జిల్లా కలెక్టర్ వారి సూచనలు అనుసరించి మండల కేంద్రమైన నకరికల్లు లో జిఎస్టి షాపులు వద్ద యజమానులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ సందర్భంగా జి.ఎస్.టి మినహాయింపు వస్తువుల గురించి వారికి తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో సురేష్ డిప్యూటీ ఎంపీడీవో కేవీ శివప్రసాద్ జీఎస్టీ అధికారి, ఏపీఓ ప్రసాద్, ఏవో దేవదాస్, కార్యాలయ సిబ్బంది ప్రసాద్ పరిముల్లా తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా అడిషనల్ ఎస్పీ

**– జిల్లా అడిషనల్ ఎస్పీ జే వి.సంతోష్**



**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక,ఆస్తి తగాదాలు,మోసం మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 95 ఫిర్యాదులు అందాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదుల కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేయాలని అడిషనల్ ఎస్పీ సూచించారు సత్తెనపల్లి మండలం ఫణిదం గ్రామానికి చెందిన షేక్ మాలిని, ఆమె భర్త అయిన రన్ హుసేన్ వద్ద అదే గ్రామానికి చెందిన చిన్న జాన్ సైదా 45,000/- రూపాయలు, షేక్ కరీం జాన్ 28,000/- రూపాయలు, షేక్ బాజీ 1,62,000/- ఒక రూపాయలు నగదు తీసుకున్నట్లు ఈ ముగ్గురు తీసుకున్న డబ్బులకు గాను వడ్డీ కానీ అసలు కానీ చెల్లించకుండా కాలయాపన చేస్తూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు,ఆ డబ్బులు ఫిర్యాది కూలి పనులు చేసుకుని దాచుకున్నట్లు, పిల్లల చదువు నిమిత్తం డబ్బులు అవసరం అయి పై ముగ్గురిని అడిగితే డబ్బులు ఇవ్వకుండా నీకు దిక్కున చోట చెప్పుకొని బెదిరిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నందుకు గాను అడ్మిన్ ఎస్పీని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది నరసరావుపేట మండలం కాకాని గ్రామానికి చెందినటువంటి నిడమనూరు వెంకటరావు కు కాకాని గ్రామ సర్వే నెంబర్ 288 -బి2సి లో 1.10సెంట్లు, 573 లో 0.36 సెంట్ల వ్యవసాయ భూమి ఉన్నట్లు, ఆవుల శివారెడ్డి,బత్తుల నాగలక్ష్మి, వీరంరెడ్డి పుల్లారెడ్డి, తోటల వెంకటేశ్వర రెడ్డి అను వారు ఫిర్యాది భూమి 1.10 సెంట్లు కొనుగోలు చేసినట్లు, వారు 1.10 సెంట్లు కొనుగోలు చేసి, రిజిస్టర్ సమయంలో 1.10g సెంట్ల కు బదులు మిగిలిన 0. 36 సెంట్లు కూడా వ్రాసుకుని ఫిర్యాదిని దస్తావేజు చదవనివ్వకుండా బలవంతపెట్టి సంతకాలు చేయించి, రిజిస్టర్ చేయించుకున్నట్లు, ఆ తదుపరి ఫిర్యాది విచారించగా పై వారు 1.10 సెంట్లు కొనుగోలు చేసి, ఫిర్యాదిని నమ్మించి మోసగించి మిగిలిన 0.36 సెంట్లు కూడా రాసుకొని ఫిర్యాదిని మోసగించినట్లు, అదేమని ఫిర్యాది పై వారిని అడగగా వారు ఫిర్యాదిని దుర్భాషలాడుతూ చేతనైనది చేసుకో, నీకు దిక్కున చోట చెప్పుకో, ఈ విషయం ఎక్కడైనా చెబితే నీ ప్రాణాలు తీస్తామంటూ బెదిరిస్తూ ఫిర్యాది భూమి మొత్తం ఆక్రమించుకుని ఇబ్బంది పాలు చేస్తున్నందుకు గాను పై వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తగిన న్యాయం చేయవలసిందిగా అడ్మిన్ ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. కనిగిరి మండలం ముసలిపల్లి గ్రామానికి చెందిన ఆల.గోపాల్ అను అతను గుంటూరు నందు బీటెక్ పూర్తి చేసినట్లు, ఆ సమయంలో ఫిర్యాది తో పాటు మాచర్ల మండలం రాయవరం గ్రామానికి చెందిన యోగేంద్ర బాబు చదివినట్లు, ఫిర్యాది గ్రాడ్యుయేషన్ పూర్తి అయిన తరువాత హైదరాబాదులో కోచింగ్ తీసుకుంటూ చిన్న జాబు చేస్తూ మరియు క్యాటరింగ్ కు వెళ్లేవాడని, చిన్న జాబు సంపాదన సరిపోవట్లేదు అని తనతో పాటు చదివిన యోగేంద్ర కు చెప్పగా తనకు తెలిసినవారు జాబ్ ఇప్పిస్తారు అని 4.92 లక్షల రూపాయలకు దారుణంగా మోసం చేసినట్లు,అతను జాబ్ ఇప్పిస్తాను అంటే ఫిర్యాది తండ్రి వడ్డీకి తెచ్చి 3,20,000/- రూపాయలు ఇచ్చినట్లు, ఫిర్యాదుకు జాబు ఇప్పించే వ్యక్తి పాపకు బాగాలేదు అంటే 1,40, 000/- రూపాయలు వడ్డీకి తీసుకువచ్చి ఇచ్చినట్లు, అదే విధంగా ఫిర్యాది క్యాటరింగ్ పనికి వెళ్లి దాచుకున్నటువంటి డబ్బులను ఇచ్చినట్లు, జాబ్ ఇప్పించకుండా మోసం చేసిన యోగేంద్ర గురించి వారి నాన్న కి తెలియజేయగా వారు ఫిర్యాదిని తిట్టి కొట్టబోయినట్లు, యోగేంద్ర కుటుంబ సభ్యులు అతనిని దాచిపెట్టి ఇబ్బంది పెడుతున్నందుకు గాను అతని పై చర్యలు తీసుకొని న్యాయం చేయవలసిందిగా అడ్మిన్ ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది రాజుపాలెం మండలం అంచుల వారి పాలెం గ్రామానికి చెందిన పదిమంది మహిళలు కలిసి కనకదుర్గ మహిళా పొదుపు సంఘం పేరిట గ్రూప్ ఏర్పాటు చేసుకుని కుబాదు పురం శాఖ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు నందు 20,00, 000/- రూపాయల డ్వాక్రా లోను పొందినట్లు, ఆ లోనుకు సంబంధించిన కిస్తీలను బ్యాంకు మేనేజర్ సూచనల మేరకు వారి గ్రామానికి చెందిన బ్యాంక్ ఏజెంట్ పోకల నాగలక్ష్మి అను ఆమెకు గత ఆరు సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా ఒక్కొక్కరు 6000 రూపాయలు మరియు 1000 రూపాయలు పొదుపు కింద కలిపి మొత్తం 61,000/- రూపాయలు చెల్లిస్తున్నట్లు, అయితే సదరు బ్యాంకు ఏజెంట్ మే నెలలో చెల్లించవలసిన 61,000/- రూపాయలు బ్యాంకులో జమ చేయకుండా తన వ్యక్తిగత ఖర్చుల నిమిత్తం వాడుకున్నట్లు బ్యాంక్ మేనేజర్ ద్వారా తెలుసుకున్నట్లు, సదరు వాడుకున్నటువంటి డబ్బుల గురించి అడగగా ఓకల నాగలక్ష్మి మరియు అతని భర్త అసభ్యకర పదజాలం జ్యోతి మీ డబ్బులు ఇవ్వము ఎవరికి చెప్పుకుంటారు చెప్పుకోండి అని బెదిరిస్తున్నట్లు, పోకల నాగలక్ష్మి డ్వాక్రా యానిమేటర్ మరియు బ్యాంకు ఏజెంట్ గా ఉన్నందున ఏదో కారణం చెప్పి గ్రూపు సభ్యుల బ్యాంకు మరియు డ్వాక్రా పుస్తకాలు గత 10 నెలలుగా ఆమె వద్దనే ఉంచుకున్నట్లు కావున అడ్మిన్ ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది నరసరావుపేట బరంపేట కు చెందిన T.చంద్రశేఖర్ మరియు 400 మంది సభ్యులు ప్రతి నెల చరిష్మా లక్కీ స్కీం - 3 నందు గ్రూపు లోని సభ్యులు ఒక్కొక్కరు 2000/- రూపాయలు చొప్పున 36 నెలలు 72,000/- కట్టినట్లు,ఆ సమయంలో చరిష్మా లక్కీ స్కీమ్ - 3 చైర్మన్ ఏలూరు స్రవంతి, మేనేజింగ్ డైరెక్టర్ ఏలూరు నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏలూరు నరేంద్ర, వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ మరియు స్కీం మేనేజర్ బాలు కలిసి స్కీమ్ ను నడిపినట్లు, వీరు ప్రతి నెల డ్రా తీసి విజేతలకు నగదు అందజేసినట్లు, 34 వ డ్రా నుండి నుండి విజేతలకు నగదు ఇవ్వకుండా 36 వ డ్రా రోజు వరకు చరిష్మా గ్రూప్ ఎండి ఏలూరి నాగేశ్వరరావు గ్రూపు సభ్యులతో మాట్లాడుతూ సెప్టెంబర్ 15 తారీఖు లోపు మీ అందరికీ కలిపి ఒక్కొక్కరికి 77,000/- ఇస్తామని తెలియజేసినట్లు,వారు చెప్పిన సమయం పూర్తి అయిన తర్వాత స్కీము కు సంబంధించిన సభ్యులు ఎవరు అందుబాటులో లేకుండా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసినట్లు, స్కీం నడిపినటువంటి పై నలుగురు కనబడకుండా వారి బ్రాంచ్ ఖాళీ చేసి వెళ్లినట్లు, ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తున్నందుకు గాను మోసపోయిన తనకు న్యాయం చేయవలసిందిగా అడ్మిన్ ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నందు అదనపు ఎస్పీ పరిపాలన జేవి.సంతోష్ తో పాటు, క్రైమ్ అడిషనల్ ఎస్పీ సి హెచ్. లక్ష్మీపతి, నరసరావు పేట మహిళా పోలీస్ స్టేషన్ డి.ఎస్ పి ఎం.వెంకటరమణ పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముఖులిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం..
ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116
పి.బాలు
బ్యూరో ఇంచార్జ్
సెల్: 9440747307

## ఆప్కాబ్ చైర్మన్ ఆధ్వర్యంలో స్టాండర్డ్ కమిటీ మీటింగ్




**ఈపూరు మేజర్ న్యూస్ :** ఎన్టీ ఆర్ జిల్లా విజయవాడ పట్టణంలో ఎన్టీఆర్ సహకార భవన్ నందు ఆప్కాబ్ ఆధ్వర్యంలో చైర్మన్ గన్నీ వీరంజనేయులు అధ్యక్షతన జరిగిన స్టాండర్డ్ కమిటీ మీటింగ్ లో పాల్గొన్న G D C C బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు. వైజాగ్, నెల్లూరు డీసీసీబీ, చైర్మన్ లు మరియు అధికారులు కార్యక్రమంలో హాజరయ్యారు.

## మహిళల ఆరోగ్య శ్రేయస్సే లక్ష్యం

**– ఇరుకుపాలెంలో స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం**

**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :**

మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని పీహెచ్సీ విస్తరణాధికారి పీటర్ డేమియన్ అన్నారు. సోమవారం ముప్పాళ్ల మండలంలోని ఇరుకు పాలెం గ్రామం లో స్వస్థ నారి స్వసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించి స్థానిక మహిళలకు అనేక పరీక్షలుచేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు దరువురి శ్రీనివాసరావు,, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, స్థానిక వైద్య సిబ్బంది,ప్రజాప్రతినిధులు,మహిళలు పాల్గొన్నారు.



## సామాన్య కుటుంబాల ఆర్థిక అభివృద్ధికే జి.ఎస్.టి తగ్గింపు : ఎమ్మెల్యే నజీర్




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** సామాన్య కుటుంబాల ఆర్థిక అభివృద్ధికే ప్రభుత్వం జి.ఎస్.టి తగ్గింపు జరిగిందని గుంటూరు (తూర్పు) నజీర్ అహ్మద్ అన్నారు. రాష్ట్ర జి.ఎస్.టి అధికారులతో కలసి పట్టణంలోని లాలాపేట మార్కెట్‌లో పలు దుకాణాలను సోమవారం సందర్శించారు. దుకాణదారులతో ముఖాముఖి మాట్లాడి జి.ఎస్.టి తగ్గింపు పై వారిలో ఉన్న అవగాహనను తెలుసుకున్నారు. పుస్తకాలు, ఇతర సామగ్రి పై ఎంత మేర జి.ఎస్.టి గతంలో ఉన్నది, ప్రస్తుతం ఎంత మేర తగ్గింపులో ఉన్నది తెలుసుకున్నారు. జి.ఎస్.టి తగ్గింపు వలన ధరల తగ్గుదల వివరాల బోర్డులను ప్రదర్శించాలని సూచించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జి.ఎస్.టి తగ్గింపుతో సామాన్య కుటుంబాలకు అత్యంత ప్రయోజనం కలుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం 4 స్లాబ్ లుగా ఉన్న జి.ఎస్.టిని రెండు స్లాబ్ లుగా తగ్గించిందని చెప్పారు. జి.ఎస్.టి తగ్గింపు వలన రాష్ట్ర ప్రభుత్వానికి ఎనిమిది వేల కోట్ల రూపాయలు ప్రతి ఏటా నష్టం వాటిల్లుతున్నప్పటికీ ప్రజల సంక్షేమం, అభివృద్ధి దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం దీన్ని బలపరుస్తుందన్నారు. చేనేత కళా రంగంలో ఉన్నవారికి ఇది అత్యంత ప్రయోజనకరంగా ఉందని వారికి కేవలం జీరో శాతంతో జి.ఎస్.టి ఉంటుందన్నారు. పుస్తకాలు, స్టేషనరీ, ఇన్సూరెన్స్, వ్యవసాయ పరికరాలు, ఆరోగ్య సంబంధిత సామాగ్రి, తదితర అనేక అశాలపై అతి తక్కువ జి.ఎస్.టి ఉందన్నారు. వాహనాలు ఎలక్ట్రానిక్ గూడ్స్ పైన ధరలు తగ్గడం జరిగిందని చెప్పారు. ప్రతి కుటుంబానికి నెలకు 2 వేల నుండి 10 వేల రూపాయల వరకు ఆదా అవుతుందన్నారు. జి.ఎస్.టి జాయింట్ కమిషనర్ గీతా మాధురి మాట్లాడుతూ దసరా నుండి దీపావళి వరకూ ప్రత్యేక ప్రచార అవగాహన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో వివిధ అవగాహనా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందని అన్నారు. పేపరు – ఫ్యాకేజింగ్, సెలూన్లు, స్పా, యోగా కేంద్రాలు, జిమ్, టైక్స్ టైల్స్ రంగాల్లో పనిచేసే వారికి, మానవ వనరుల అభివృద్ధి, డిజిటల్ సాంకేతికకు సంబంధించిన విద్య, జీవితబీమా, ఆరోగ్య బీమా, ఎలక్ట్రానిక్స్, ఎంట్రప్రెన్యూర్ షిప్పు, ఇ-కామర్స్ అండ్ గిగ్ ఎకానమీ, కనస్ట్రక్షన్ మెటీరియల్, టూరిజం – హాస్పిటాలిటీ, టాన్సుపోర్టు, లాజిస్టిక్స్, బొమ్మలు, స్పోర్ట్సు గూడ్స్, రెన్యువల్ ఎనర్జీ, ఆటోమొబైల్, మాన్యూఫ్యాక్చరింగ్ రంగాల్లో జి.ఎస్.టి తగ్గుదల ఉందన్నారు. కార్యక్రమంలో జి.ఎస్.టి డిప్యూటీ కమిషనర్ పి.శ్రీనివాస్, సహాయ కమిషనర్లు వెంకటేశ్వరరావు, ఆర్. అనసూయ, మల్లిఖార్జున, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.







# శ్రీవారి బ్రహ్మోత్సవాల దృశ్యమాలిక



రథోత్సవంలో భాగంగా
శ్రీవారికి పూజా కైంకర్యాలు







## స్వర్ణ రథోత్సవం







శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజైన సోమవారం సాయంత్రం 4 గంటలకు శ్రీవారు బంగారు తేరులో విహరిస్తూ, భక్తుల్ని తన కృపాకటాక్షాలతో అనుగ్రహించారు. దాసభక్తుల నృత్యాలతోను, భజనబృందాల కోలాహలం, మంగళ వాయిద్యాల నడుమ తిరుమాడ వీధులలో కడురమణీయంగా స్వర్ణరథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి స్వర్ణ రథాన్ని లాగారు.

తిరుమల
మేజర్‌న్యూస్







